జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

కావలెను

రాష్ట్ర వ్యాప్తంగా నూతన శకాన్ని లిఖించబోతున్న

పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి

ఆంధ్రప్రదేశ్ 175 నియోజకవర్గాల నుంచి 175 మంది వాలంటీర్స్ ని నియమిస్తుంది.

ప్రతి వాలంటీర్ కు

నెలకు Rs.25,000/-

Salary ఇవ్వబడును.

విద్యా, వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా వాలంటీర్ గా చేరవచ్చు.

ఆసక్తి గలవారు మీ బయోడేటాను ఆధార్ కార్డు తో సహా

మీ ప్రాంతంలో ఉన్న పార్స్ లీడర్స్ ని సంప్రదించవచ్చు.

లేదా ఈ క్రింది నెంబర్

7660027683 కి వాట్సాప్ చేయగలరు.

సంపుటి 15 సంచిక 293 విశాఖపట్నం | మంగళవారం 20 జూన్ 2023 | 8 పేజీలు | వెల : 5.00

## హమ్మయ్య..! చల్లటి కబురు..

### విస్తరిస్తున్న రుతుపవనాలు.. నేటి నుంచి వర్షాలు..!



అమరావతి,: తీవ్రమైన వడగాల్పులు, అధిక ఉష్ణోగ్రతలతో అల్లాడిపోతున్న ఏపీ ప్రజలకు వాతావరణ శాఖ చల్లటి కబురు అందించింది. మంగళవారం నుంచి రాష్ట్రంలో చాలా చోట్ల వర్షాలు కురిసే అవకాశముందని వెల్లడించింది. ప్రస్తుతం శ్రీహరికోట, పుట్టపర్తి, కర్ణాటక, రత్నగిరి, కొప్పల్ ప్రాంతాల్లో కేంద్రీకృతమై ఉన్న రుతుపవనాలు.. క్రమంగా కదులుతూ రాష్ట్రమంతటా విస్తరిస్తాయని పేర్కొంది. అటు అరేబియాలోని బిపర్‌జాయ్ తుఫాన్ బలహీనపడుతుండటంతో బంగాళాఖాతంలో దట్టమైన మేఘాలు ఏర్పడ్డాయని వాతావరణ అధికారులు తెలిపారు. ఇప్పటికే రాయలసీమలోని చిత్తూరు, కర్నూల్, తిరుపతి, వైఎస్సార్ జిల్లాల్లో చిరు జల్లులు కురుశాయని.. వచ్చే 24 గంటల్లో రాయలసీమలోని ప్రాంతాలతో పాటు రాష్ట్రంలోని అనేక చోట్ల మోస్తరు నుంచి తేలికపాటి వర్షాలు కురవచ్చునని వాతావరణ శాఖ పేర్కొంది.ఇదిలా ఉండగా.. సోమవారం రాష్ట్రంలోని 23 మండలాల్లో తీవ్రమైన వడగాల్పులు, 330 మండలాల్లో వడగాల్పులు, అలాగే మంగళవారం 16 మండలాల్లో తీవ్ర వడగాల్పులు, 264 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. మధ్యాహ్నం వేళలో అవసరమైతేనే తప్ప.. ప్రజలు బయటకు వెళ్లొద్దని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది.

## మెయిన్ కెనాల్‌పై ఫోకస్ పెట్టండి..

### పోలవరంపై సమీక్షలో ఇరిగేషన్ అధికారులకు సీఎం జగన్ ఆదేశాలు..



అమరావతి, జూన్ 19: ఇరిగేషన్‌పై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తవుతున్న కొద్దీ లెఫ్ట్ మెయిన్ కెనాల్‌పై కూడా దృష్టి పెట్టాలన్నారు సీఎం జగన్. ECRFb డ్యాం నిర్మాణ ప్రాంతంలో పనులు చురుగ్గా సాగుతున్నాయని తెలిపిన అధికారులకు పలు సూచనలు చేశారు సీఎం జగన్. ఈసీఆర్ఎఫ్ డ్యాం గ్యాప్-1లో శాండ్ ఫిల్లింగ్, వైబ్రోకాంపాక్షన్ పనులు పూర్తయ్యాయని వెల్లడించారు అధికారులు. గ్యాప్-2 వద్ద కూడా పనులు చురుగ్గా సాగుతున్నాయని వెల్లడించారు అధికారులు. కేంద్ర జలశక్తి శాఖ, కేంద్ర జలమండలి అధికారులు గైడ్ బండ్‌లో కుంగిన ప్రాంతాన్ని పరిశీలించారని వెల్లడించారు అధికారులు. నేల స్వభావంలో మార్పులు కారణంగా ఇది జరిగి ఉండొచ్చని అనుమానాన్నికమిటీ వెల్లడించిన విషయాన్ని గుర్తు చేశారు. పోలవరం తొలిదశను పూర్తిచేయడానికి కేంద్ర ఆర్థికశాఖ రూ. 12,911.15 కోట్లు ఇచ్చేందుకు నిర్ణయం తీసుకుందని వెల్లడించారు. పోలవరం తొలి దశ పరిధిలోకి వచ్చే 20,946 ముంపు బాధిత కుటుంబాల్లో 12,658 మందిని ఇప్పటికే తరలించామని, మిగిలిన 8,288 మందిని తరలించడానికి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ప్రభుత్వం ప్రాధాన్యతగా నిర్దేశించుకున్న ప్రాజెక్టుల పూర్తి ప్రత్యేక దృష్టిపెట్టాలని సీఎం సీఎం ఆదేశించారు. ప్రతి 15 రోజులకోసారి పనుల ప్రగతిని సమీక్షించుకోవలన్నారు సీఎం జగన్.

## 'భవిష్యత్తుకు గ్యారెంటీ'

### బస్సు యాత్రలకు శ్రీకారం చుట్టిన టిడిపి



అమరావతి : మేనిఫెస్టోలోని అంశాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లేందుకు టీడీపీ బస్సు యాత్రలకు శ్రీకారం చుట్టింది.. గుంటూరులోని పార్టీ ప్రధాన కార్యాలయంలో జరిగిన ఓ కార్యక్రమంలో టీడీపీ అధినేత చంద్రబాబు భవిష్యత్తుకు గ్యారెంటీ వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. రాష్ట్రంలోని 5 జోన్లకు 5 బస్సులను ప్రారంభించారు.తెలుగుదేశం పార్టీ ఎన్నికల సన్నాహాల్లో భాగంగా 'భవిష్యత్తుకు గ్యారెంటీ' పేరిట ఇటీవల తొలి దశ మేనిఫెస్టో వెల్లడించిన సంగతి తెలిసిందే. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 18 నుంచి 59 ఏళ్ల వయసున్న మహిళలకు నెలకు రూ.1500, తల్లికి వందనం పేరిట ఇంట్లో ఎంతమంది చదువుకునే పిల్లలుంటే అంతమందికి రూ.15 వేల చొప్పున నగదు, నిరుద్యోగులకు నెలకు రూ.3 వేల భృతి, రైతులకు ఏటా రూ.20 వేలు, కుటుంబానికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు ఇలా మేనిఫెస్టోలో కీలక అంశాలను పేర్కొన్నారు. వాటిని ప్రజలలోకి తీసుకెళ్లేందుకు ఈ యాత్రలు చేపట్టారు..ఈ కార్యక్రమంలో చంద్రబాబుతో పాటు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు, పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనంద్ బాబు, గోరంట్ల బుచ్చయ్యచౌదరి, వర్ల రామయ్య, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, మాజీ మంత్రి పరిటాల సునీత తదితరులు పాల్గొన్నారు.

## మరో ప్రతిష్టాత్మక ప్రయోగానికి ఇస్రో సన్నద్ధం..

### చంద్రయాన్-3 మిషన్‌కు శ్రీహరికోటలో శరవేగంగా ఏర్పాట్లు..

శ్రీహరికోట: భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) మరో ప్రతిష్టాత్మక ప్రయోగానికి సిద్ధమవుతోంది. మరికొన్ని రోజుల వ్యవధిలోనే కీలక ఘట్టం అవిష్కృతం కానుంది.. అది కూడా పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో ప్రయోగం చేపట్టనుంది. రికార్డు స్థాయి ఉపగ్రహాలను అంతరిక్షంలోకి ప్రవేశ పెడుతూ ప్రపంచ దేశాలను సైతం ఆకట్టుకుంటున్న ఇస్రో.. చంద్రుడి పై మరిన్ని పరిశోధనలు చేపట్టేందుకు సిద్ధమైంది. అత్యాధునిక టెక్నాలజీతో జులై రెండవ వారంలో LVM-3 రాకెట్ ద్వారా చంద్రయాన్ 3 ప్రయోగానికి ఏర్పాట్లు పూర్తి కావస్తున్నాయి.ఇప్పటికే ఇస్రో హెడ్



క్వార్టర్ అయిన బెంగుళూరులో శాటిలైట్ అనుసంధాన పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. అన్ని పనులు అనుకున్న సమయానికి పూర్తయితే చంద్రయాన్ 3 మిషన్ ప్రయోగాన్ని ఇస్రో శాస్త్రవేత్తలు తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ షార్ నుండి జూలై 12న ప్రయోగించేందుకు ప్రయోగ సన్నాహాలను ముమ్మరంగా కొనసాగిస్తున్నారు..భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో చంద్రుని పై పరిశోధనలు చేసేందుకు మొట్టమొదటిసారిగా 2008వ సంవత్సరంలో అక్టోబర్ 24 వ తారీఖున 380 కోట్ల రూపాయల ఖర్చుతో ఇస్రో మొట్టమొదటిసారిగా చంద్రుడిపై ప్రయోగాలు చేపట్టి చంద్రునిపై నీటి జాడలు ఉన్నాయని కనుగొని భారతమాత జెండాను నాటిన సత్తా ఇస్రో చాటుకుంది. అయితే చంద్రుని కక్షపై మరింతగా అన్వేషణలు చేపట్టాలని దాల్చిన ఇస్రో 2019 జూలై 22న జిఎస్ఎల్వీ మార్క్..3 రాకెట్ ప్రయోగం ద్వారా చంద్రుని పైకి రెండవసారి ప్రయోగం చేపట్టి ఆర్బిటర్ సహాయం ద్వారా చంద్రుని కక్షలోకి ప్రవేశపెట్టి అచ్చట నుండి ల్యాండర్ను చంద్రగ్రహణం పైకి దింపి ల్యాండర్ నుండి రోవర్ను చంద్రునిపై దింపి 14 రోజులు పాటు అన్వేషణలు చేపట్టి చంద్రుని ఉపరితలంపై ఏమి ఏమి నిక్షేపాలు, ఖనిజాలు, లేదా ఏమైనా మౌలిక వనరులు ఉన్నాయెూ అవి మానవాళికి ఏవిధంగా ఉపయోగపడతాయెూ ప్రయోగాలు చేయడానికి ఇస్రో చంద్రయాన్..2 ప్రయోగం ను చేపట్టింది.

## ఒంటిపూట బడులను పొడిగించిన ప్రభుత్వం



అమరావతి : ఆంధ్రప్రదేశ్ విద్యార్థులకు శుభవార్త.. ఒంటిపూట తరగతులను ఈ నెల 24 వరకు పొడిగిస్తూ పాఠశాల విద్యాశాఖ సోమవారం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ విషయాన్ని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఎస్. సురేష్ కుమార్ తెలిపారు. అన్ని బోర్డుల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ పాఠశాలలు ఈ సూచనలను పాటించాలని తెలిపారు.ఉదయం 7:30 గంటల నుంచి 11:30 గంటల వరకు మాత్రమే తరగతులు నిర్వహించాలని సూచించారు. రాగిజావను ఉదయం 8:30 నుంచి 9 గంటల వరకు, మధ్యాహ్న భోజనం 11:30 నుంచి 12 గంటల వరకు పంపిణీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు.

## బిబిసి డాక్యుమెంటరీని వాషింగ్టన్‌లో ప్రదర్శించనున్న హక్కుల సంఘాలు



వాషింగ్టన్ : బిబిసి డాక్యుమెంటరీ "ఇండియా : ది మోడీ క్వశ్చన్" ఈ నెల 20న వాషింగ్టన్‌లో ప్రదర్శించేందుకు హక్కుల సంఘాలు సిద్ధమయ్యాయి. ప్రధాని మోడీ ఈ నెల 20 నుండి 25 వరకు అమెరికా, ఈజిప్ట్‌లలో పర్యటించనున్నట్లు కేంద్ర విదేశాంగ శాఖ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ నెల 20న మోడీ న్యూయార్క్ చేరుకోనున్నారు. దీంతో భారతదేశంలోని మానవ హక్కుల పరిస్థితిపై ప్రపంచ దృష్టిని ఆకర్షించేందుకు మానవ హక్కుల సంఘాలు, ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ ఈ నెల 20న ఈ డాక్యుమెంటరీని ప్రదర్శించేందుకు ఏర్పాట్లు చేశాయి.ప్రధాని మోడీ, అమెరికా అధ్యక్షుడు బైడెన్, సెనెట్ సభ్యుల మధ్య మానవ హక్కులపై అర్థవంతమైన చర్చలు జరగాలని మానవ హక్కుల సంఘాలు, ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ పిలుపునిచ్చింది. భారత్‌లో మైనారిటీలపై ముఖ్యంగా ముస్లింలపై వివక్షకు సంబంధించి కొనసాగుతున్న ఆందోళనలను ప్రపంచం దృష్టికి తీసుకురావడమే ఈ డాక్యుమెంటరీ ప్రదర్శన లక్ష్యమని పేర్కొన్నాయి. బిజెపి నేతృత్వంలోని మోడీ ప్రభుత్వం తమ మద్దతుదారులు, హిందూత్వ సంస్థలు, రాజకీయ ప్రేరేపిత ఆరోపణలతో మైనారిటీలు, హక్కుల కార్యకర్తలు, జర్నలిస్టులపై అణచివేత, హింసాత్మక దాడులు, వివక్షను హక్కుల సంఘాలు రూపొందించిన 2022 వరల్డ్ రిపోర్ట్‌లో హైలెట్ చేశాయి.

## మణిపూర్‌లో ఆగని హింస.. ఇండ్లకు నిప్పు..! కాల్పుల్లో గాయపడ్డ జవాన్..!



మణిపూర్‌లో హింస కొనసాగుతున్నది. కాంటో సంబల్, చింగ్‌మాంగ్ గ్రామాల్లో ఆదివారం భారీగా కాల్పులు జరిగినట్లు సమాచారం. అదే సమయంలో కంటో సంబల్‌లోని ఐదు ఇళ్లకు దుండగులు నిప్పు పెట్టారు. అలాగే పలు ప్రాంతాల్లో నిరసనకారులు విధ్వంసం సృష్టిస్తున్నట్లుగా వార్తలు వెలువడ్డాయి. ఈ సందర్భంగా జరిగిన కాల్పుల్లో ఓ జవాన్ గాయపడ్డాడు. పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని పెద్ద సంఖ్యలో కేంద్ర బలగాలను మోహరించారు.ఆదివారం అర్ధరాత్రి దాటాక సాయుధ దుండగులు కాంటో సంబల్ నుంచి చింగ్‌మాంగ్ గ్రామం వైపు అకారణంగా కాల్పులు జరిపారని సైన్యం పేర్కొంది. సామాన్యుల భద్రతను దృష్టిలో పెట్టుకొని ఎదురుకాల్పులు జరిపారు. ఈ క్రమంలో ఓ జవాన్ గాయపడ్డాడని, అతన్ని లిమాఖోంగ్ సైనిక ఆసుపత్రికి తరలించినట్లు పేర్కొంది. ప్రస్తుతం జవాన్ పరిస్థితి నిలకడగా ఉందని తెలిపింది. ఈ సందర్భంగా స్థానికుడు ఒకరు మాట్లాడుతూ ఆదివారం రాత్రి 12 గంటల తర్వాత అనుమానిత కుకీ ఉగ్రవాదులు అకస్మాత్తుగా కాంటో సంబల్‌పై కాల్పులు ప్రారంభించారని పేర్కొన్నారు.అంతటితో ఆగకుండా ఉగ్రమూకలు ఐదు ఇళ్లకు కూడా నిప్పుపెట్టారని చెప్పాడు.



## ఈనెల 21వ తేదిన 9వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు.: జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున



విశాఖపట్నం, ప్రజా పాలన ప్రతినిధి జూన్ 19 : ఈ నెల 21వ తేదీన జిల్లాలో జరుగు 9వ ప్రపంచ యోగా దినోత్సవ వేడుకలు స్వర్ణ భారతి ఇండోర్ స్టేడియంలో ఆయుష్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున పేర్కొన్నారు. సోమవారం ఉదయం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రపంచ యోగా దినోత్సవం కార్యక్రమ నిర్వహణ ఏర్పాట్లపై జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 21వ తేదీన ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకు స్వర్ణ భారతి ఇన్డోర్ స్టేడియంలో 9వ ప్రపంచ యోగ దినోత్సవ వేడుకలు నిర్వహించబడునని పేర్కొన్నారు. ఉద్యోగులు, ప్రజలు , ఆసక్తి గల యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు. స్టేడియం ఆవరణలో పారిశుద్య పనులు, త్రాగు నీటి సౌకర్యం కల్పించాలని జివియంసి అధికారులకు ఆదేశించారు. స్టేడియం వద్ద అంబులెన్సును ఏర్పాటు చేయాలని, ఆరోగ్య సిబ్బందిని ఉంచాలని వైద్యశాఖ అధికారులను, విద్యుత్ అంతరాయం కలుగుండా చూడాలని ఎపిఈపిడిసిఎల్ అధికారులను ఆదేశించారు. ఫైర్ ఇంజన్ ఏర్పాటు చేయాలని, ఎటువంటి ఆటంకం తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అగ్నిమాపక శాఖ అధికారులకు ఆదేశించారు. హార్టికల్చర్ అధికారులు స్టేడియం అంతటా సుందరీకరణ పనులను చేపట్టాలన్నారు. ఆసక్తిగా ఉన్న పాఠశాల విద్యార్ధులను ప్రోత్సహించాలని డిఇఓ ను ఆదేశించారు. యువజన శాఖ అధికారులు ఎన్ ఎస్ ఎస్, ఎన్ సి సి విద్యార్ధులను ఎక్కువ శాతంలో పాల్గొనేలా ఆహ్వానించాలన్నారు. అనంతరం అంతర్జాజీయ యోగా దినోత్సవానికి సంబంధించిన కరపత్రాన్ని జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.యస్.విశ్వనాథన్, ఆర్డీఓ హుస్సేన సాహెబ్, ఆయుష్ శాఖ సీనియర్ వైద్యాధికారి డాక్టర్ వెంకట్రావు, ఆయుష్ వైద్యాధికారులు, పతాంజలి, ఆర్ట్ ఆఫ్ లివింగ్, నేచర్ క్యూర్ , పుష్పాంజలి ఆంధ్ర యూనివర్సిటీ యోగా విలేజ్ మొదలగు సంస్థల నుంచి ప్రతినిధులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రౌడీ షీటర్‌లపై ప్రత్యేక "నిఘా": డి.సి.పి. విశాల్ గున్ని



విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి : నగరంలో రౌడీషీటర్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు డి.సి.పి విశాల్ గున్ని తెలిపారు . సోమవారం ఆయన ఈస్ట్ జోన్ పోలీస్ అధికారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డి.సి.పి. విశాల్ గున్ని మాట్లాడుతూ నగరంలో రౌడీషీటర్లు మరియు చెడు నడత కలిగిన వ్యక్తులపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసి వారు ఎటువంటి నేరాలకు పాల్పడకుండా వారికి కౌన్సెలింగ్ నిర్వహించాలని సూచించారు. గ్రేవ్, పోక్సో, ఎస్సీ,ఎస్టీ కేసుల్లో నిర్దేశిత సమయంలోగా చార్జిషీట్ కోర్టులో దాఖలు చేసి సీసీ నెంబర్లు తొందరగా వచ్చే విధంగా కోర్టు సిబ్బందితో సమన్వయం చేసుకోవాలని, విచారణ సమయంలో సాక్షుల సకాలంలో కోర్టుకు హాజరయ్యి, సాక్ష్యం చెప్పే విధంగా చర్యలు చేపట్టి, నిందితులకు శిక్ష పడే విధంగా చూడాలని, ఎక్కువ సంఖ్యలో క్రైమ్ బీట్ లను నియమించడం, పాత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచి అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి కేసులను పరిష్కరించడంలో కీలకంగా వ్యవహరించాలని, మహిళలు, వృద్ధులు మిస్సింగ్ కేసులు మరియు మహిళా సంబంధిత కేసులతోపాటు ముఖ్యమైన కేసులలో ప్రత్యేక శ్రద్ధ వహించాలి అని తగు సూచనలు మరియు సలహాలు అందించినట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశం లో క్రైమ్ ఏ.డి.సి.పి. పి.వెంకట రత్నం , టాస్క్ ఫోర్సు ఏ.డి.సి.పి. జి.వి.రమణ మూర్తి, ఏ.సి.పి.లు, ఇన్స్పెక్టర్లు, మరియు ఎస్.ఐ.లు పాల్గొన్నారు.

## కేకేఎం వార్షికోత్సవంలో ప్రతిభావంతులకు 25000రూ.ల ప్రైజ్ మనీ అందజేసిన ఆల్మన్ రాజు



బాపట్ల, ప్రజాపాలన ప్రతినిధి: పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి బాపట్లవారి ఆధర్యంలో పార్స్ నేషనల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ప్రెసిడెంట్ అలమన్ రాజుని,వారు కెకెఎం వార్షికోత్సవావెడుకలలోప్రతిభ వంతులకు ప్రైజస్ నిమిత్తము ?25000/ ,వారి పేరెంట్స్ జ్ఞాపకార్థం ఇర్చినందులకు పార్స్ నేషనల్ కన్వీనర్ డాక్టర్ కటికల శివభాగ్య రావు ,పార్స్ స్పోక్స్ మెన్ నమ్మి అప్పారావు ,పార్స్ క్రీడా విభాగం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కాగిత వరప్రసాదరావు, బాపట్ల స్నేహక్లబ్ అధ్యక్షులు కాగిత సుందరదాసు ,బాపట్ల మాస్టర్ కి టీవీ కంటెంట్ ఓనర్ గురజాల శ్రీనివాసరావు ,యువ నాయకులు చేజర్ల సతీష్ తదితరులు ఉప్పాల మురళి గౌడ్ గారిని సాలువ పూలదండలతో ఘనంగా సన్మానించడం జరిగినది.

## పార్స్ నేషనల్ కన్వీనర్ డాక్టర్ శివ భాగ్యరావును మర్యాదపూర్వకంగా కలిసిన వివిధ సంఘాల నాయకులు



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : విజయవాడ మాస్టర్ కి టీవీ కార్యాలయంలో నేషనల్ కన్వీనర్ కటికల శివ భాగ్య రావు ఐఆర్ఎస్ (వి ఆర్ ఎస్)ను కలసిన వివిధ సంఘాల నాయకులకు పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి విధి విధానాలను తెలియజేశారు. అంతేకాక పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆశయాలను తెలుగు ప్రజలందరికీ తెలియజేయడంలో స్నేహ టీవీ, మాస్టర్ కి టీవీ మరియు ప్రజాపాలన దినపత్రిక ప్రముఖ పాత్ర పోషించబోతున్నాయని ఈ సందర్భంగా నేషనల్ కన్వీనర్ అన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కోఆర్డినేటర్ నమ్మి అప్పారావు యాదవ్, మాస్టర్ కి టీవీ ఏపీ స్టేట్ మీడియా ఇంచార్జ్ గురజాల శ్రీనివాసరావు,టి దేవరాజ్, పార్స్ అడ్వైజరీ బోర్డు మెంబర్ ఎం ఏ రజాక్, ప్రముఖ అడ్వకేట్ శివరాం ప్రసాద్ రాజా, హైకోర్టు అడ్వకేట్ మహంత్ నాయర్, అడ్వకేట్ మనోజ్ బాబు తదితరులు పాల్గొన్నారు..

## చేజర్ల కోటేశ్వరమ్మ విగ్రహానికి నివాళులర్పించిన స్నేహ గ్రూప్ చైర్మన్ డాక్టర్ కటికల శివ భాగ్య రావు



బాపట్ల, ప్రజాపాలన ప్రతినిధి: మాజీ సీనియర్ కౌన్సిలర్ చేజర్ల కోటేశ్వరమ్మ విగ్రహానికి నివాళులర్పించిన మాజీ ఐ ఆర్ ఎస్ అధికారి, స్నేహ టీవీ ఎండి కటికల శివభాగ్యరావు బాపట్ల పార్లమెంటు పర్యటనలో భాగంగా బాపట్ల వచ్చిన కటికల శివభాగ్య రావు స్థానిక రైల్వే స్టేషన్ వద్ద ఉన్న మాజీ సీనియర్ కౌన్సిలర్ చేజర్ల కోటేశ్వరమ్మ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక మహిళ బాపట్ల చరిత్రలోనే నాలుగు సార్లు విజయం సాధించి అనేక ప్రజా సమస్యలపై పోరాడిన దీరవనిత చేజర్ల కోటేశ్వరమ్మని కొనియాడారు . ఈ కార్యక్రమంలో పార్స్ నేషనల్ ప్రొడక్షన్ ఫోర్స్ ప్రెసిడెంట్ ఆల్మండ్ రాజు,పార్స్ అధికార ప్రతినిధి నమ్మె అప్పారావు ,పూలేఅంబేద్కర్ రాజ్యాధికార సమితి పార్లమెంట్ అధ్యక్షులు ఉప్పాల మురళిగౌడ్, గురజాల శ్రీనివాసరావు, కాగిత వరప్రసాదరావు ,దాసరి శ్యామ్ లివింగ్టన్, మన్యం నతానీలు,దేవరపల్లి చెంచు బాబు తదితరులు పాల్గొన్నారు

## కార్యకర్తలకు ఏ సమస్య వచ్చినా అందుబాటులో ఉంటా: తోట



గోకవరం ప్రజా పాలన జూన్ 19: గోకవరం మండలం ఇటికాయలపల్లిలో మాజీ జెడ్పిటిసి గుల్లా ఏడుకొండలు ఇంటి వద్ద మండల వైసీపీ నాయకులు కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈసమావేసానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి తోట నరసింహం వారి కుమారుడు తోట రాంజీ తో కలిసి పాల్గొన్నారు. ఈసందర్భంగా మండలానికి చెందిన పలువురు నాయకులు మాట్లాడుతూ జగ్గంపేట నియోజకవర్గ నికి ఎమ్మెల్యే గా,మంత్రి గా ఎంపీ గా అందించిన సేవలను గుర్తుచేసుకున్నారు. సమావేశంలో తోట నరసింహం మాట్లాడుతూ గతంలో నియోజకవర్గ పరిధిలోని నాయకులుతో నాకు ప్రత్యేకంగా అనుబంధం ఉందన్నారు. నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎప్పుడు అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించామన్నారు. నేను పూర్తి స్థాయిలో ఆరోగ్యంతో ఉన్నానని మళ్ళీ జగ్గంపేట నియోజకవర్గ పరిధిలోని ప్రజలకు అందుబాటులో ఉంటానని ఎవ్వరికీ ఏవిధమైన అవసరం ఉన్నా వారి సమస్యలు పరిష్కరించాడానికి కృషి చేస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో దాసరి చినబాబు,సుంకర వెంకట రమణ, గుల్లా ఏడుకొండలు, పెద్దడా వెంకన్నదొర, సమ్మెటి మోహన్, కొల్లాటి రామకృష్ణ,బదిరెడ్డి సుబ్బయ్య, గునిపె ఏడుకొండలు, అత్తులూరి సాయిబాబా,తదితరులు పాల్గొన్నారు.

## మహిళల పాలిట వర ప్రదాయిని దిశ యాప్: రేంజ్ డీఐజీ




ఏలూరు, ప్రజా పాలన ప్రతినిధి: రేంజ్ డీఐజీ జీవీజీ. అశోక్ కుమార్ ఐపీఎస్, 17.06.2023 వ తేది నాడు ఏలూరు జిల్లా పోలీస్ కార్యాలయం లో గల సమావేశ మందిరంలో ఏలూరు జిల్లా పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా జిల్లా ఎస్పీ ఏలూరు రేంజ్ డీఐజీ జి.వి.జి.అశోక్ కుమార్ ఐపీఎస్ వారికి పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికినారు. ఏలూరు రేంజ్ డీఐజీ జిల్లా పోలీసు అధికారులు అందరితో మాట్లాడు తూ ఇప్పటి వరకు జిల్లాలో నవెూదు అవుతున్న కేసులు గురించి, ప్రాపర్టీ కేసులలో వివరాలు, రికవరీ, శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకోవడానికి చేసిన చర్యలు గురించి మరియు ట్రాఫిక్ నియంత్రణ గురించి చేపట్టిన కార్యక్రమాల గురించి సిబ్బంది కోసం తీసుకున్న సంక్షేమ చర్యలు గురించి డీఐజీ సమీక్షించారు. జిల్లాలో శాంతిభద్రతలు అదుపులోనే ఉన్నాయని అదే విధంగా ప్రాపర్టీ కేసులు రికవరీ కూడా బాగుందని, హెల్మెట్లు డ్రైవ్ ను మరియు మహిళా పాలిట వర ప్రదాయిని దిశ యాప్ ను గురించి మహిళలకు అవగహనను కల్పించి, ఎక్కువ మంది మహిళా యొక్క ఫోన్ లలో దిశ యాప్ డౌన్లోడ్ కార్యక్రమము ను ప్రతిరోజు జిల్లా అంతా నిర్వహించాలి అని, మాదక ద్రవ్యాల కేసులు నమోదు అవుతున్న వారి వివరాలను సేకరించి ప్రస్తుతం వారి మీద నిఘా ఉంచాలని, నేరస్తులు పై హిస్టరీ సీట్లు ఓపెన్ చేయాలని మరియు ఎక్కవ నేరాలకు పాలుపడే వారిపై పీడీ యాక్ట్ లు పెట్టాలని తెలిపారు. అదేవిధంగా జిల్లాలో అన్ని ముఖ్యమైన గ్రామాలలో శాంతి పరిరక్షక కమిటీలు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు రెవెన్యూ మరియు గ్రామ పెద్దలతో సమావేశాలు నిర్వహిస్తూ గ్రామములో ఎటువంటి సంఘటనలు జరగకుండా చూడాలని,క్రైమ్ ఎగైనెస్ట్ ఉమెన్, (పోస్కో యాక్ట్) మైనర్ బాలిక పై జరుగుతున్న అఘాయిత్యాల పై నమోదు అవుతున్న కేసులలో త్వరగా దర్యాప్తు పూర్తి చేసి చార్జి షీట్ సంబంధిత కోర్టు లో ఫైల్ చేసి నిందితులకు శిక్ష పడే విధంగా చూడాలని,మీ మీ స్టేషన్ పరిధుల లో మీ స్టేషన్ సిబ్బందికి ఒక్కొక్కరికి ఒక్కొక్క వార్డు లేదా గ్రామాన్ని అడాప్ట్ చేయాలన్నారు, అందువలన ఆ గ్రామం లేదా వార్డు పరిధిలో జరిగే విషయాలు, సమాచారం ఆ సంబంధిత కానిస్టేబుల్ కి తెలియ వస్తుంది. క్రికెట్ బెట్టింగ్ నిర్వహు కులపై కఠిన చర్యలు తీసుకోవా లని, బెట్టింగ్ నిర్వహుకుల సమా చారం సేకరించి వారిని అరెస్టు చేసి కేసులు నమోదు చేయాలని, డిఐజి గారు అధికారులకు తగిన సూచనలు, సలహాలు మరియు ఆదేశాలను ఇచ్చినారు. రహదారిపై ప్రమాదాలు జరగకుండా రోడ్డు భద్రత చర్యలు చేపట్టుతూ, తరచూ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలలో, ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని, రోడ్డు ప్రమాదాల పై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని తెలియజేశారు. చిన్న పిల్లలకి గుడ్ గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్ గురించి ఎప్పటి కప్పుడు స్కూళ్ల లలో కౌన్సిలింగ్ నిర్వహిస్తూ ఉండాలని అదేవిధంగా సైబర్ క్రైమ్ నేరాలు గురించి మరియు సోషల్ మీడియాలో ఆడపిల్లల మీద జరిగేటు వంటి మోసాలకు గురి కాకుండా వారికి ఎప్పటి కప్పుడు అవగహన కార్యక్రమము నిర్వహించాలి అని డి. ఐ.జి అధికారులకు తెలియ చేసినారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డి మేరీ ప్రశాంతి ఐపీఎస్ వారు, అదనపు ఎస్పీ అడ్మిన్ ఎం జె వి భాస్కర్ రావు , స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అదనపు ఎస్పీ ఎన్ సూర్య చంద్ర రావు , డిఎస్పీ లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామ ప్రజలపై బెదిరింపులకు పాల్పడుతున్న కోర్టు గుమస్తా పై చర్యలు తీసుకోండి



మార్కాపురం బహుజనసైన్యం అధ్యక్షులు అధ్యక్షుడు జనుమాల.నాగయ్య

మార్కాపురం, ప్రజా పాలన ప్రతినిధి: మండలంలోని వేములకోట గ్రామానికి చెందిన రజక, ముదిరాజ్ కులాలకు చెందినటువంటి సుమారు 50 కుటుంబాల వారిని గత ఆరు సంవత్సరాలుగా మానసికంగా, ఆర్థికంగా, ఇబ్బందులకు గురి చేస్తున్నటువంటి జగన్నాథం పోలయ్య అనే కోర్టు గుమస్తాపై చర్యలు తీసుకోవాలని సోమవారం ఉప కలెక్టర్ కార్యాలయం ఎదుట బహుజన సైన్యం నాయకుడు జనుమాల.నాగయ్య, నాయకుడు జంకె.చిన్న వెంకటరెడ్డిల ఆధ్వర్యంలో గ్రామస్తులు ధర్నా నిర్వహించారు. ధర్నా అనంతరం కోర్టు గుమస్తా పోలయ్య పై చర్యలు తీసుకోవాలని కోరుతూ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఉప కలెక్టర్ సేదు మాధవ్ కీ , అనంతరం మార్కాపురం డి.ఎస్.పి వీర రాఘవరెడ్డి కీ, మార్కాపురం శాసనసభ్యులు కుందూరు నాగార్జున రెడ్డి కి వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా నాయకుడు జనుమాల.నాగయ్య, వైకాపా నాయకుడు జంకె.చిన్న వెంకటరెడ్డి లు మాట్లాడుతూ కోర్టులో గుమస్తాగా పనిచేసే జగన్నాథం పోలయ్య అనే వ్యక్తి నేను కోర్టులో పని చేస్తాను, నాకు న్యాయవాదులు, న్యాయమూర్తులు అందరూ బాగా పరిచయమే వారందరు నేను చెప్పినట్టు వింటారు అని చెప్పుకుంటూ, తన కుమారుడు కూడా న్యాయవాది అంటూ చుట్టుపక్కల నివాసం ఉంటున్నటువంటి మక్కెన తుమ్మలయ్య , కన్నెబోయిన సాలమ్మ, జగన్నాథం రామారావు లతోపాటు చుట్టుపక్కల ఉన్నటువంటి 50 కుటుంబాల వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నాడు. ప్రభుత్వం వారు నిర్మించిన సిసి రోడ్డుపై ఎవరు నడవకూడదని ఈ దారి నాది అంటున్నాడు. పూర్వం నుంచి స్థానికులు నివాసాలు నిర్మించుకుని ఉంటున్నారు. అయితే కాలువలు లేని చోట కాలువలు నిర్మించాలని, ప్రకృతి పరంగా వర్షం పడినప్పుడు వర్షం నీరు నా ఇంటి పైన పడుతున్నాయని, నా ఇంటి ముందు నుండి నీరు పోరాదని , ఇతరుల చెట్ల ఆకులు గాలికి తన ఇంటి పై న, ఇంటి ముందు,పడకూడదని చెబుతూ నిత్యం రజక జాతి వారిని కులం పేరుతో బహిరంగంగా తిడుతూ మీ అందరిని కోర్టుకు ఈడుస్తానని బహిరంగంగా భయభ్రాంతులకు గురి చేస్తున్నాడు. అంతేకాకుండా మహిళలను ఇష్టానుసారంగా అసభ్య పదజాలంతో తిడుతున్నట్లు ఆరోపించారు. ఇదేమి అని ఎవరైనా అడిగినా, ప్రశ్నించినా వారిని అసభ్య పదజాలంతో బూతులు తిడుతూ వారిపై దాడికి పాల్పడుతున్నాడు. నేను ఎస్టి కులానికి చెందిన వాడిని నన్ను ఎవరు ఏమి చేయలేరు అని మీ అందరిని కూడా జైలుకు ఈడిపించి చిప్పకూడు తినిపిస్తాను అని పదేపదే బెదిరిస్తూ స్థానిక రజకులను, ముదిరాజులను, ఎస్టీలను భయభ్రాంతులకు గురిచేస్తూ అకారణంగా దాడికి పాల్పడుతున్నట్లు చెప్పారు. ఒకే చోట 16 సంవత్సరాల నుంచి పైగా నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తున్నాడని అన్నారు. ఇతని వ్యవహార శైలిపై గ్రామ పెద్దలు, గ్రామ సర్పంచి వివాదాలు సృష్టించొద్దని చెప్పినప్పటికీ అతని ప్రవర్తనలో మార్పు రాలేదు. ప్రజా ప్రతినిధులు, సచివాలయ ఉద్యోగులు పలుమార్లు ఈ సమస్యపై అడిగినప్పటికీ వాళ్ళని తిడుతూ వారిని లెక్క చేయట్లేదు. కనుక మా యందు దయవుంచి అతని నుంచి ఎస్టీలు రజకులు ముదిరాజులకు రక్షణ కల్పించాలని వారు డిమాండ్ చేశారు. అతనిపై ప్రభుత్వం శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మరియు బాధితులు తుమ్మలయ్య, వేకటసుబ్బులు, పెద్దకాశయ్య,హరికృష్ణ,శివ నాగయ్య,తదితరులు పాల్గొన్నారు.

## కాల పరిమితి లోగా అర్జీలను పరిష్కరించాలి.: జిల్లా కలెక్టర్ డా ఏ మల్లికార్జున



విశాఖపట్నం, ప్రజా పాలన ప్రతినిధి జూన్ 19:- కాల పరిమితిలోగా ప్రజల నుండి వచ్చు అర్జీలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా ఎ మల్లికార్జున అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ''జగనన్నకు చెబుదాం" కార్యక్రమంలో ఆయన పాల్గొని జిల్లా నలుమూలల నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ మల్లికార్జున మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం వెబ్ సైట్ లో నమోదైన అర్జీలను తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టరు చెప్పారు. పోర్టల్లో వచ్చిన అర్జీలను గడువులోగా పరిష్కరించాలన్నారు. జగనన్నకు చెబుదాం పై నిర్లిప్తంగా ఉండరాదని, అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలన్నారు. అర్జీదారులకు ఇబ్బందులు కలిగించరాదని ఆయన సూచించారు. అధికారులు బాధ్యతగా పని చేయాలని,జగనన్నకు చెబుదాం పోర్టల్లో అర్జీలు పునరావృతం గాకుండా చూడాలన్నారు. ప్రతి అర్జీని సంబంధిత శాఖల అధికారులు తక్షణమే పరిశీలించి వాటికి పరిష్కార మార్గం చూపాలని ఆయన ఆదేశించారు. ఎస్ ఎల్ ఎ పీరియడ్ అవ్వకముందే పిటిషన్ దారునితో మాట్లాడి వారికి వివరాలు తెలియజేసి పరిష్కరించాలన్నారు. ఎండార్స్ మెంట్ చేసేటప్పుడు అధికారులు దానిని నిర్ధారించి చేయాలన్నారు. అర్జీదారునికి ఇచ్చే సమాధానం పూర్తి వివరాలుతో ఉండాలని, అసంపూర్తిగా లేకుండా చూడాలన్నారు. అధికారులు తమకు అందిన దరఖాస్తులను పూర్తిగా చదివి, ఒకవేళ అది తమ శాఖకు సంబంధించింది కానట్లయితే దానిని సంబంధిత అధికారులకు పంపాలని సూచించారు. ఎండార్స్ మెంట్ ఇచ్చేటప్పుడు ఫోటో తప్పనిసరిగా పోర్టల్ లో అప్లోడ్ చేయాలన్నారు. గడువు తీరినప్పటికి వివిధ శాఖలలో అర్జీలు పెండింగ్ లో ఉండడంపై ఆయన ఆరా తీశారు. సోమవారం జగనన్నకి చెబుదాం కార్యక్రమంలో 210 విజ్ఞప్తులుఅందాయి. ఈకార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కే ఎస్ విశ్వనాథన్, ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యం: ఎమ్మెల్యే గ్రంధి



భీమవరం, జూన్ 19 (ప్రజాపాలన ప్రతినిధి) : అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తూ ప్రతి గ్రామాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. సోమవారం భీమవరం మండలంలోని చినఅమిరం, ఎ ల్.వి.ఎన్ పురం గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. ముందుగా చినఅమిరం గ్రామం కొత్తపేటలో 21 లక్షల 30 వేల రూపాయలతో నిర్మించిన అంతర్గత సిసి రోడ్లను, బీసీ ఏరియాలో 20 లక్షల రూపాయలతో నిర్మించిన అంతర్గత సిసి రోడ్లను ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ప్రారంభించారు. అనంతరం ఎల్.వి.ఎన్ పురం గ్రామంలో రూ. 40 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని ఆయన ప్రారంభించి మీడియాతో మాట్లాడారు. గత నాలుగు సంవత్సరాలుగా నియోజకవర్గంలోని భీమవరం, వీరవాసరం మండలాలతో పాట భీమవరం పట్టణాన్ని కూడా పెద్ద ఎత్తున అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. ముఖ్యంగా గ్రామాలను అనుసంధానం చేసే యనమదుర్రు డ్రై%అ% పై ఉన్న వంతెనలకు త్వరలోనే అప్రోచ్ రోడ్లను నిర్మిస్తామని అన్నారు. జలజీవన్ మిషన్ పథకంలో భీమవరం, వీరవాసరం మండలాలకు సంబంధించి సుమారు రూ. 21 కోట్ల నిధులతో ప్రతి గ్రామానికి పూర్తిస్థాయిలో త్రాగునీటిని అందించేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని నియోజకవర్గంలో సుమారు 15 వేల మంది పేదలకు ఇళ్ల స్థలాలను మంజూరుచేసి పేదల సొంతింటి కలను నిజం చేశామని అన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి నవరత్న పథకాలను అమలు చేస్తున్నామని ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేయడం జరిగిందని అన్నారు. రైతుల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ముఖ్యమంత్రి ఆక్వా రైతులను కూడా విద్యుత్ సబ్సిడీతో ఆదుకుంటున్నారని అన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వమే నేరుగా కొనుగోలు చేయడంతో పాటు మద్దతు ధర కూడా ఇవ్వడం జరుగుతుందని నిర్ణీత గడువు కంటే ముందుగా రైతుల బ్యాంకు ఖాతాల్లోకి ధాన్యం డబ్బులు జమ చేస్తున్నారని అన్నారు. ప్రతి గ్రామంలో సచివాలయ భవనాలను, వైయస్సార్ విలేజ్ క్లినిక్ భవనాలను, రైతు భరోసా కేంద్రాల భవనాలను నిర్మించుకుంటున్నామని అన్నారు. ప్రభుత్వ సేవలను ఇంటి ముంగిటకు అందుబాటులోకి తీసుకుని వచ్చిన ఘనత దేశంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కిమాత్రమే దక్కిందని అన్నారు. లక్ష్యం మేరకు భీమవరం నియోజకవర్గాన్ని రాష్ట్రస్థాయిలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దడానికి రేయింబవళ్లు కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభించిన తొట్టంబేడు మండల ఇంచార్జ్ పవిత్ర రెడ్డి బియ్యపు



ప్రజాపాలన న్యూస్ శ్రీకాళహస్తి :తొట్టంబేడు మండలం తాటిపర్తి,కలిపుడి గ్రామం నందు మినరల్ వాటర్ ప్లాంట్ లేకపోవడంతో గ్రామస్తులు శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి గారికి తమ సమస్యను తెలియజేయుడంతో,ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి గారు తొట్టంబేడు మండల ఇంచార్జ్ శ్రీపవిత్ర రెడ్డి గారికి సమస్యను పరిష్కరించవలసిందిగా ఆదేశించారు.పవిత్ర రెడ్డి కజారియా కంపెనీ వారితో సంప్రదించి కల్లిపూడి, తాటిపర్తి గ్రామం నందు మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయవలసిందిగా కోరడంతో కజేరియా కంపెనీవారు 11 లక్షల రూపాయల వ్యయంతో తొట్టంబేడు మండలంలోని కలిపూడి, తాటిపర్తి గ్రామం నందు మినరల్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేశారు, ఈ మినరల్ వాటర్ ప్లాంట్ ను తొట్టంబేడు మండల ఇంచార్జ్ శ్రీపవిత్ర రెడ్డి గారు నేడు లాంఛనంగా ప్రారంభించి ప్రజలకు మినరల్ వాటర్ ను అందజేశారు. దీంతో గ్రామస్తులు శ్రీపవిత్ర రెడ్డి గారిని శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు.
దీంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తూ..

తమ సమస్యను వెనువెంటనే పరిష్కరించినందుకు శ్రీపవిత్ర రెడ్డి గారికి మరియు తమ గ్రామంలో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసినందుకు కజేరియా కంపెనీ వారికి ఆనందం వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వంలో తమ సమస్యలు తెలియజేసిన వెంటనే పరిష్కరిస్తూ గ్రామాలను అభివృద్ధి పరుస్తూ, సమస్యలు లేనటువంటి గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి గారికి మరియు మండల ఇంచార్జ్ శ్రీపవిత్ర రెడ్డి గారికి తమ గ్రామస్తులు ఎల్లవేళలా రుణపడి ఉంటామని గ్రామస్తులు తెలియజేశారు.
పవిత్ర రెడ్డి మాట్లాడుతూ..
గ్రామ సమస్యలను తెలియజేసిన వెంటనే మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసిన కజేరియా కంపెనీ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు, తొట్టంబేడు మండలంలో ఎటువంటి సమస్యలు ఉన్న తమకు తెలియజేస్తే ఎమ్మెల్యే గారితో సంప్రదించి ఆ సమస్యను పరిష్కరించే విధంగా కార్యాచరణ చేపడతానని తెలియజేశారు. నిరంతరం శ్రీకాళహస్తి పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఉంటూ ప్రజాసేవ లక్ష్యంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే గారికి నియోజకవర్గం లోని ప్రజలు అండదండలు ఉండాలని శ్రీపవిత్ర రెడ్డి గారు గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండల కన్వీనర్ ఉన్నం వాసుదేవ్ నాయుడు,సర్పంచ్ నాగేంద్ర, ఎంపీటీసీ సోబన్ బాబు,బొనుపల్లి చంద్రయ్య నాయుడు,కజారియా ప్లాంట్ ఇంఛార్జి రాజేంద్ర,హెచ్.ఆర్ సుధాకర్,పెరుమాళ్,జగదీశ్వర్ రెడ్డి,గంగాధరం,మునిరాజ,మురళి రెడ్డి,మురళి నాయుడు,రామ నాయుడు,సోమశేఖర, బాల ప్రసాద్, ఓంకార్,చంద్ర,చంద్ర రెడ్డి, బతి రెడ్డి,సుబ్రమణ్యం నాయుడు, శంకరయ్య,రాధయ్య,జనార్ధన్ నాయుడు, సుందర్ నాయుడు,పెద్ద అబ్బయ్య, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## సరి"కొత్త"గా సామాజిక సేవలు



సత్తెనపల్లి : ప్రజాపాలన ప్రతినిధి: సామాజిక స్పృహ కలిగిన కొత్త రామకృష్ణ సేవలు అభినందనీయమని, దాతల సహకారంతో రూ. కోటి కి పైగా ఏరియా వైద్యశాల అభివృద్ధిలో విశేషంగా కృషి చేశాడని రాష్ట్ర జలవనరుల శాఖా మాత్యులు అంబటి రాంబాబు పేర్కొన్నారు. సోమవారం కొత్త రామకృష్ణ ( ఆర్ కె ) జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకొని జరిగిన రక్తదాన శిబిరం, క్రికెట్ కిట్ల పంపిణీ కార్యక్రమానికి అంబటి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు .ముందుగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం కేక్ కట్ చేసి ఆర్కే కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి మాట్లాడుతూ సామాజిక సేవకుడిగా, యువజన సంఘం అధ్యక్షునిగా, ఏరియా వైద్యశాల అభివృద్ధి కమిటీ సభ్యుడిగా ఆర్కే సేవలందిస్తూ తన జన్మదిన పురస్కరించుకొని రక్తదాన శిబిరం ఏర్పాటు చేయటం స్ఫూర్తివంతం అన్నారు. ఒకప్పుడు ఆరుగురు వైద్యులు మాత్రమే ఉండగా ప్రస్తుతం 26 మంది వైద్యులు, వీరిలో ముగ్గురు గైనకాలజిస్ట్ లు ఉన్నారన్నారు. ఈ ప్రభుత్వం విద్యా ,వైద్య రంగాలను పరిపుష్టి చేస్తుందన్నారు. పేద వర్గాలకు అందుబాటులో ఉండాల్సిన రంగాలను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంస్కరణతో ప్రజలకు చెరువచేశారన్నారు. 100 పడకల వైద్యశాలగా సత్తెనపల్లి ఏరియా వైద్యశాల రూపు దిద్దుకుంటుందన్నారు.అనంతరం చిన్నారులకు క్రికెట్ కిట్లు పంపిణీ చేశారు. వైద్యశాలలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు నూతన వస్త్రాలను ఆర్కే స్వయంగా అందించారు. కార్యక్రమములో ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ లక్ష్మణరావు, పల్నాడు జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు అచ్యుత శివప్రసాద్, వైద్య సిబ్బంది స్థానిక పెద్దలు తదితరులు ఉన్నారు.

## బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించిన ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట జూన్ 19 ప్రజా పాలన ప్రతినిధి పట్టణం లో చెరువు కట్టమీద ఉన్న ఆంజనేయ స్వామి వారి దేవాలయం సమీపంలో ఊర చెరువు అలుగు వద్ద 30 లక్షల రూపాయలతో నూతనంగా ఏర్పాటు చే స్తు న్న బ్రిడ్జి నిర్మాణ పనులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభు త్వవిప్ సామినేని ఉదయభాను పర్యవేక్షించారుఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ 13, 15 వార్డుల ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేందుకే 30 లక్షల రూ పాయలతో ఈ బ్రిడ్జి నిర్మాణం చేపట్టడం జరుగుతుం దన్నారు,గతంలో ఈ బ్రిడ్జి రెండు మీటర్ల వెడల్పుతో ఇరుకుగా ఉండి వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బం దులు ఉండేవని అన్నారు. స్థానికుల అభ్యర్థనతో పా టు స్థానిక నాయకుల సూచనల మేరకు ఈ బ్రిడ్జి ని ర్మాణం మరింత పొడవు, వెడల్పులతో విశాలమైన బ్రి డ్జి నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు.నాణ్యత ప్ర మాణాలను పాటిస్తూ త్వరితగతిన నిర్మాణం పూర్తిచే యాలని కాంట్రాక్టర్ కు తెలియజేశారు.ఈకార్యక్రమం లో కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు,నా యకులు తన్నీరు నాగేంద్ర,జాన్ బాషా తదితర నా యకులు పాల్గొన్నారు.

## వ్యర్థాల నిర్వహణ మన అందరి బాధ్యత: అంబటి రాంబాబు



సత్తెనపల్లి :ప్రజాపాలన ప్రతినిధి :వ్యర్థాల సక్రమ నిర్వహణ మన అందరి బాధ్యతనిరాష్ట్ర జలవనరుల శాఖ మాత్యులు అంబటి రాంబాబు అన్నారు.సోమవారం పట్టణంలోని 15 వ వార్డు కౌన్సిలర్ గంట రవణమ్మ ఆధ్వర్యంలో జరిగిన బెస్ట్ బిన్ (చెత్త బట్టల) పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి మునిసిపల్ నాయకులు చలంచర్ల సాంబశివరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వ్యర్థాలను సమగ్రంగా నిర్వహించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. తద్వారా వ్యాధుల నివారణే కాకుండా, మున్సిపాలిటీకి, వ్యక్తిగతంగా కుటుంబాలకు కూడా ఆదాయం, ఆరోగ్యం లభిస్తాయన్నారు. పారిశుధ్యం తో పాటు , ప్రజా ఆరోగ్యం మెరుగుదలే లక్ష్యమన్నారు.గృహిణిలు కుటుంబాల నుంచి వచ్చే వ్యర్థాలలో తడి- పొడి వాటిని వేరు చేసే విధానం పట్ల అవగాహన కల్పించి మీ బాధ్యతను గుర్తు చేయటమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. స్వచ్ఛత సహకారానికి, పరిశుభ్రమైన సత్తెనపల్లిని నిర్మించేందుకు మనమందరం కలిసికట్టుగా కృషి చేయాలి.

## టిడ్కో గృహాల లబ్ధిదారులకు న్యాయం చేయాలి



పల్నాడు జిల్లా .నరసరావుపేట. జూన్ 19 (ప్రజా పాలన ప్రతినిధి): పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నాడు జరిగిన స్పందన కార్యక్రమంలో టీడీపీ నాయకులు నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు ఆదేశాలతో తిట్కో గృహాల లబ్ధిదారులకు న్యాయం చేయాలని,వితంతువులకు వృద్ధాప్య,పెన్షన్ల మంజూరులో జాప్యాన్ని నివారించాలని జాయింట్ కలెక్టర్ కు స్పందనలో ఫిర్యాదు చేశారు.అనంతరం టీడీపీ నాయకులు,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పులిమి రామిరెడ్డి మాట్లాడుతూ నాయకులు మాట్లాడుతూ......వైసీపీ నాయకులు టిట్కో గృహాల లబ్ధిదారుల వివరాలు పదేపదే మారుస్తూ అర్హులను,అనర్హులను చేస్తూ అవినీతికి పాల్పడుతున్నారని టీడీపీ నాయకులు ఆరోపించారు.టిట్కో గృహాల లబ్ధిదారులలో ఎవరైనా చనిపోతే వారి కుటుంబ సభ్యులకు కాకుండా వైసీపీ కార్యకర్తలకు కేటాయించడాన్ని తప్పు పట్టారు.వైసీపీ అవినీతి,అక్రమాల పై కలెక్టర్ విచారణ జరిపించి దోషులను శిక్షించి అర్హులైన ప్రతి ఒక్కరికి టిట్కో గృహలు మంజూరు చేయాలని టీడీపీ నాయకులు జాయింట్ కలెక్టరును కోరారు.వైసీపీ ప్రభుత్వం,వైసీపీ గుండాలు వితంతు,వృద్ధాప్య పెన్షన్ల మంజూరులో రాజకీయం చేస్తున్నారని కుటుంబ పెద్దను కోల్పోయి మహిళల ఆర్థిక ఇబ్బందుల్లో ఉంటే వారికి వితంతు పెన్షన్లు మంజూరు కాకుండా అడ్డుపడడం దుర్మార్గమని టీడీపీ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.వితంతు పెన్షన్ల మంజూరుకు కాలయాపన చేయడం సరి కాదని ఈ విషయంపై కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసి బాధిత మహిళలకు వితంతు పెన్షన్లు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని టీడీపీ నాయకులు జాయింట్ కలెక్టర్ ను కోరారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు చింతిరాల బాలు,మల్లవరపు శ్యామ్,బాధితులు ఉన్నారు.



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
సంపాదకీయం
మంగళవారం 20, జూన్ 2023

# నిర్లక్ష్యమే నిండా ముంచింది..

గత ఇరువై ఏండ్లలో జరిగిన అతిపెద్ద రైలు దుర్ఘటన ఉద్దేశపూర్వకంగా చేసిందా, కాదా అని తెలుసుకోవడానికి భారత ప్రభుత్వం సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్‌ను ఆదేశించింది. కుట్ర కోణంలో దర్యాప్తును సీబీఐకి అప్పగించడం రైల్వే అధికారుల నిర్లక్ష్యంగానే భావించాలి. అయితే రెండు రైళ్లు ఢీకొనడాన్ని నివారించడానికి రైళ్లలో 'కవచ్' అనే యాంటీ-కొలిషన్ సిస్టమ్‌ను ఏర్పాటుచేసినట్లు రైల్వే మంత్రిత్వశాఖ ప్రచారం చేస్తున్నది.దేశంలోని 97 శాతం రైళ్లలో 'కవచ్' అమలుకాలేదు. ప్రమాదానికి గురైన సూపర్ ఫాస్ట్ రైళ్లలో ఈ వ్యవస్థ లేదు. సిగ్నలింగ్ వ్యవస్థ సరిగా పనిచేయకపోవడమనేది రైల్వేలకు ఏండ్ల తరబడి ఒక క్లిష్టమైన సమస్య. సిగ్నల్స్ లోపభూయిష్ట సమస్యపై లోకో పైలట్లు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఒక్క ఏడాదిలోనే 51,238 సార్లు సిగ్నల్ ఫెయిల్యూర్ నమోదైందంటే సమస్య ఎంత తీవ్రంగా ఉందో కనిపిస్తున్నది. భారతీయ రైల్వేలకు నాణ్యత లేని రక్షణ పరికరాలను పలు ప్రైవేట్ సంస్థలు సరఫరా చేస్తున్నాయి.15 వేల కి.మీ. రైల్వే ట్రాక్‌లు లోపభూయిష్టంగా ఉన్నాయి. వాటికి తక్షణమే మరమ్మతులు చేయాల్సిన అవసరం ఉన్నది. ఏటా అదనంగా 4,500 కి.మీ. రైల్వే ట్రాక్ పునరుద్ధరణకు కారణమవుతున్నది. కానీ, ఏటా 2,000 కి.మీ. మాత్రమే పునరుద్ధరించబడుతున్నది. కార్మికుల కొరత కారణంగా ట్రాక్ తనిఖీలో 30 శాతం నుంచి 100 శాతం లోటు ఉంటున్నది. ఇలాంటి లోపభూయిష్టమైన, ప్రమాదకరమైన ట్రాక్‌లపై రైళ్లు అధిక వేగంతో నడుస్తున్నాయి. తద్వారా వేలాది మంది ప్రయాణికులు, రైల్వే కార్మికులు తమ ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకుంటున్నారు.గూడ్స్ రైల్ ట్రాక్‌ల కోసం సిఫారసు చేసినా అవికూడా ఓవర్‌లోడ్‌తో ప్రయాణిస్తున్నాయి. ఇతర దేశాల్లో సూపర్‌ఫాస్ట్ రైళ్ల కోసం ప్రత్యేక కొత్త ట్రాక్‌లను ఏర్పాటుచేస్తారు. మన దేశంలో పాత ట్రాక్‌లపైనే అతివేగంతో సూపర్‌ఫాస్ట్ రైళ్లను నడపాల్సి వస్తున్నదని లోకో పైలట్ యూనియన్లు ఫిర్యాదు చేస్తున్నాయి. 2022 డిసెంబర్‌లో పార్లమెంటులో సమర్పించిన నివేదిక ప్రకారం.. భారతీయ రైల్వేలో నాలుగేండ్లలో 1,129 పట్టాలు తప్పాయి. ఈ పట్టాలు తప్పినవాటిలో ఎక్కువ భాగం గూడ్స్ రైళ్లు ఉండటంతో ప్రజలకు తెలియడం లేదు. మీడియా కూడా ఎక్కువగా దృష్టిపెట్టడం లేదు. ఇదిలా ఉంటే రైల్వే వంతెనలూ శిథిలావస్థకు చేరుకోవటం విషాదం. ఇటీవల ఒడిషా ప్రమాదంలో రిజర్వ్ చేయని కోచ్‌లో వాటి సామర్థ్యం కంటే ఎక్కువ మంది ప్రయాణికులు ప్రయాణించారు. పెద్ద సంఖ్యలో మరణాలు, గాయాలు నమోదవడానికి ఇదే కారణం. భారతీయ రైల్వేలో 3,12,000 ఖాళీలున్నాయని రైల్వే యూనియన్లు సూచించాయి. ఇందులో సేఫ్టీ క్యాటగిరీలో లక్షలాది ఖాళీలున్నాయి. అదే సమయంలో రైళ్ల సంఖ్య నిరంతరం పెరుగుతున్నది. దీంతో ప్రస్తుతం ఉన్న కార్మికులపై తీవ్ర పని ఒత్తిడి ఉంటున్నది. ఇది లోకో పైలట్లు, గార్డులు, స్టేషన్ మాస్టర్లు, సిగ్నలింగ్ ఇంజినీర్లు, భారతీయ రైల్వే ట్రాక్‌లను నిర్వహించాల్సిన ట్రాక్ మెయింటైనర్లపై ఒత్తిడి తెస్తున్నది. లోకో పైలట్లు, గార్డులు విశ్రాంతి లేకుండా రోజుకు 14-16 గంటలు పనిచేస్తున్నారు. ఇది లోకో పైలట్ల ఆరోగ్యానికి, రైలు ప్రయాణికులకు ప్రమాదకరం. లోకో పైలట్ ప్రతి కి.మీ.కు ఒక సిగ్నల్‌ను ఎదుర్కొంటాడు. అందుకు తగ్గట్టుగా రైలును నియంత్రించాల్సి ఉంటుంది. లోకో పైలట్‌ల కొరతను సాకుగా చూపిస్తూ పలు జోనల్ రైళ్లు లోకో పైలట్లను నిర్ణీత సమయానికి మించి విధుల్లో ఉండేలా ఒత్తిడి తీసుకువస్తున్నాయి.ఉదాహరణకు.. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో డేటా ప్రకారం గత పదేండ్లలో భారతదేశ రైలు ప్రమాదాల్లో 2,60,000 మంది మరణించారు. రైలు ప్రమాదాల సంఖ్య 2022-2023లో 48కి పెరిగింది. రైలు సురక్షితంగా నడిపించడంలో ట్రాక్ మెయింటైనర్లు ముఖ్య పాత్ర పోషిస్తారు. భారతీయ రైల్వే ట్రాక్‌ల నిర్వహణకు అవసరమైన 4 లక్షల మంది ట్రాక్ మెయింటైనర్లలో రెండు లక్షల మంది మాత్రమే ఉద్యోగంలో ఉన్నారు. వీరిలో చాలామంది కాంట్రాక్ట్ పద్ధతిన పనిచేస్తున్నారు. ప్రతిరోజు సగటున ఇద్దరు, ముగ్గురు ట్రాక్ మెయింటైనర్లు పనిలో ఉండగానే మరణిస్తుండగా, ఏటా వందల సంఖ్యలో మరణిస్తున్నారు. వారు ఎక్కువ పని చేయడంతో పాటు సిబ్బంది తక్కువగా ఉండటం, కేంద్ర ప్రభుత్వం తగిన భద్రతా పరికరాలను అందించకపోవడం వల్ల ఇది జరుగుతున్నదని తెలుస్తున్నది.భారత రైల్వేలను ప్రైవేటీకరించే చర్యలో భాగంగా రైల్వే మంత్రిత్వశాఖ ప్రైవేట్ కంపెనీలకు కీలక భాగాల సరఫరాను ఔట్‌సోర్సింగ్‌కు అప్పజెప్పింది. రైళ్లను సురక్షితంగా నడిపేందుకు కీలక కోచ్‌లు, వ్యాగన్ల యాక్సిల్స్ ఇందులో ఉన్నాయి. ప్రైవేటు ఆపరేటర్లు సరఫరా చేసిన యాక్సిల్స్‌లో నాణ్యత లేని అనేక ఉదంతాలు వెలుగులోకి వస్తున్నాయి.రైలు ప్రయాణికుల భద్రతకు తక్షణ చర్యలు తీసుకోవాలని రైల్వే ఉద్యోగుల సంఘాలు ఎత్తిచూపుతున్నాయి. అయితే, ఈ అవసరాలను పరిష్కరించేందుకు వరుసగా వచ్చిన ప్రభుత్వాలు నిరాకరించాయి. రైలు ప్రమాదాలకు రైలు కార్మికులను నిందించడం కేంద్రంలో ఉండే ప్రభుత్వాలకు ఆచారం గా మారింది. బాలాసోర్ ఘోర ప్రమా దం వెనుక కుట్ర ఉన్నదనే దర్యాప్తు గురించి మాట్లాడటం ద్వారా ప్రజల దృష్టి మళ్లించాలని కేంద్రం భావిస్తున్నది. భారతీయ రైల్వేలు ప్రైవేటీకరణ, ఔట్‌సోర్సింగ్, లాభాల వైపు దృష్టి కేంద్రీకరించడంతోనే తరచు ప్రమాదాలు జరుగుతున్నాయనేది జగమెరిగిన సత్యం.భారతీయ రైల్వేలో 3,12,000 ఖాళీలున్నాయని రైల్వే యూనియన్లు సూచించాయి. ఇందులో సేఫ్టీ క్యాటగిరీలో లక్షలాది ఖాళీలున్నాయి. అదే సమయంలో రైళ్ల సంఖ్య నిరంతరం పెరుగుతున్నది. దీంతో ప్రస్తుతం ఉన్న కార్మికులపై తీవ్ర పని ఒత్తిడి ఉంటున్నది. ఇది లోకో పైలట్లు, గార్డులు, స్టేషన్ మాస్టర్లు, సిగ్నలింగ్ ఇంజినీర్లు, భారతీయ రైల్వే ట్రాక్‌లను నిర్వహించాల్సిన ట్రాక్ మెయింటైనర్లపై ఒత్తిడి తెస్తున్నది.

# పోలవరం నిర్వాసితుల పోరు కేక .. మహా పాదయాత్ర



అల్లూరి సీతారామరాజు జిల్లా (రంపచోడవరం నియోజక వర్గం), ఏలూరు జిల్లా (పోలవరం నియోజకవర్గం) 6 మండలాల్లో జూలైలో వచ్చే వరదకు ముందస్తు చర్యలు తీసుకోవాలని, 2022 వరద నష్టపరిహారం ఇవ్వాలని 8 మండలాల్లో 2013 చట్టం సమగ్రంగా అమలు జరపాలని తదితర డిమాండ్ల సాధనకోసం రాష్ట్ర రాజధానికి చేపడుతున్న ఈ మహా పాదయాత్రకు అన్ని వర్గాల ప్రజలు, వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు సంఘీభావం ప్రకటించాలని పోలవరం నిర్వాసితులు కోరుతున్నారు. ఈ యాత్రలో ప్రజలు పాల్గొని పోలవరం నిర్వాసితులకు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ నెల 20న అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం (భద్రాచలం సమీపంలోని) నెల్లిపాక నుండి పోలవరం ప్రాజెక్టు, నిర్వాసితుల మహాపాదయాత్ర ప్రారంభమౌవుతుంది.

**గోదావరి బిడ్డల ఘోష**

గత సంవత్సరం జూలై 11న రెండు జిల్లాల్లోని 6 మండలాలకు (కూనవరం, ఎటపాక, వి.ఆర్.పురం, చింతూరు, కుక్కునూరు, వేలేరుపాడు) గోదావరి, శబరి వరదల తాకిడి ప్రారంభమైంది. ఒక్క రోజులోనే ఈ మండలాల్లోని 193 గ్రామాలకు వరద ప్రాకిపోయింది. మొత్తం ఈ ప్రాంతమంతా జల ప్రళయంగా మారిపోయింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు "అపర నీరోలు"లాగా నిర్వాసితులను ఆదుకోకుండా అమానుష వైఖరిని ప్రదర్శించారు. 100 రోజులు పాటు ఈ జల ప్రళయం 193 గ్రామాలను అతలాకుతలం చేస్తే, రాష్ట్ర ప్రభుత్వం గాని, కేంద్ర ప్రభుత్వం గాని తగు సహాయం అందించలేదు. రాష్ట్ర ప్రభుత్వం కుటుంబానికి రూ.2000/-లు చొప్పున మాత్రం ఇచ్చి చేతులు దులుపుకొంది. 100 రోజుల కాలంలో 4 దఫాలుగా వరద వచ్చి, వెళ్ళిన ఏ సందర్భంలోను ఈ ప్రభుత్వాలు స్పందించలేదు. మహా విపత్తుగా గుర్తించలేదు. ఈ గ్రామాల ఆదివాసీలు, ప్రజలు సర్వం కోల్పోయారు. పశువుల్ని, పంటల్ని నష్టపోయారు. వృత్తులు, చిరు వ్యాపారాలు దెబ్బతిని పోయాయి.వేసిన పంట వరదలో సర్వం కొట్టుకుపోయింది. తల దాచుకోవడానికి చిన్న పట్టా అయినా ఇవ్వమని వరద బాధితులు అభ్యర్థించినా రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూస్తూ కూర్చొంది. వేల కుటుంబాలు అడవుల్లో, కొండ గుట్టలపై వర్షంలో, వరదలో, ఎండలో నానా అగచాట్లు పడ్డారు. వరద తగ్గుముఖం పట్టిన తర్వాత తమ ఊళ్ల వైపు వచ్చి, అప్పో సొప్పో చేసి మరల జీవనాన్ని ప్రారంభించారు. సిపిఎం వీరికి కొండంత అండగా నిలబడింది. వరదలో నాటు పడవలపై నాయకులు విస్తృతంగా పర్యటించి ప్రజలకు ధైర్యం చెప్పారు, భరోసా కల్పించారు. వరద తగ్గిన అనంతరం ఈ ఆరు మండలాల్లో భోజన శాలలు ఏర్పాటు చేసి వరద బాధితులకు ఆహారం అందించారు. బియ్యం, ఇతర సరుకులు పంపిణీ చేశారు. మెడికల్ క్యాంపులు పెట్టి అంటు వ్యాధులు రాకుండా ఆదుకున్నారు. వరద బాధిత, నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి ఆందోళనలు నిర్వహించారు. పాలక పార్టీ వైసిపి, ప్రధాన ప్రతి పక్షం టిడిపి వరద బాధితులకు, నిర్వాసితులకు ఏ సహాయం చేయలేదు.

**పోలవరం నిర్వాసితులు - రాజకీయ పార్టీలు**

ఉమ్మడి రాష్ట్రాన్ని ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలుగా విభజించిన అనంతరం ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం అధికారంలోకి వచ్చింది. అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రాజెక్టు నిర్మాణం పై ఉన్న శ్రద్ధ లక్షలాది మందిగా ఉన్న నిర్వాసితులపై ఏ కోశాన చూపించలేదు. '' వారం వారం పోలవరం" పేరుతో ప్రతీ సోమవారం హెలికాప్టర్ పై చంద్రబాబు పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణాన్ని సందర్శించేవారు. అక్కడ కొండ పై దిగి ప్రాజెక్ట్ అధికారులతో, కాంట్రాక్ట్ కంపెనీలతో సమావేశాలు, సమీక్షలు నిర్వహించేవారు. మరల హెలికాప్టర్ పై ఆకాశ మార్గాన అమరావతి వెళ్ళిపోయేవారు. ముఖ్యమంత్రిని కలిసి విజ్ఞాపనలు ఇచ్చుకునేదానికి వీలు లేకుండా సిపిఎం, గిరిజన సంఘాల నాయకులను, కార్యకర్తలను ముందస్తు అరెస్టులు చేసి ముఖ్యమంత్రి వెళ్ళేదాకా పోలీసు స్టేషన్‌లో ఉంచేవారు. పోలవరం, దేవిపట్నం మండల గ్రామాలను అత్యంత నిరంకుశంగా, అమానుషంగా పోలీసు చర్యలతో ఖాళీ చేయించారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జగన్‌మోహన్ రెడ్డి నిర్వాసితుల సమస్యలు పట్టించుకోకుండా ప్రాజెక్ట్ నిర్మాణం గురించే సమీక్షలు జరుపుతున్నారు. ఇటీవల పోలవరం ప్రాజెక్టు సందర్శనకు వెళ్ళి తిరిగి వచ్చిన ముఖ్యమంత్రి నిర్వాసితుల గురించి స్పష్టంగా చెప్పలేదు . గత సంవత్సరం వరదల్లో ఒకేఒక్క సారి వరద ప్రాంత పర్యటన పేర చింతూరు మండలం చట్టి వద్దకు హెలికాప్టర్‌లో వచ్చి వెళ్ళారు. వరద బాధితుల గురించి కాని, నిర్వాసితుల గురించి మాట్లాడలేదు. " డబ్బులు ముద్రించే కేంద్రం డబ్బులు ఇస్తే అప్పుడు మీకు డబ్బులు ఇస్తాను" అని చెప్పి వెళ్ళిపోయారు. వైసిపికి చెందిన శాసన సభ సభ్యులు నాగులపల్లి ధనలక్ష్మీ (రంపచోడవరం), తెల్లం బాలరాజు (పోలవరం) వరదల సమయంలో, పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల పట్ల పూర్తి నిర్లక్ష్యంగా ఉన్నారు. వారి సంక్షేమాన్ని పట్టించుకున్న దాఖలాలు లేవు. ముఖ్యమంత్రులు చంద్రన్న, జగనన్న పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల పట్ల నీరో చక్రవర్తిని తలపించారు. ప్రాజెక్ట్ ఎత్తు, తగ్గులు గురించి, డయా ఫ్రం వాల్, కాఫర్ డ్యాం, స్పిల్ వే ల గురించి తరచు వాదోపవాదాలు చేశారు. చేస్తున్నారు. ఒకరి ప్రభుత్వం పై మరొకరు తీవ్ర అవినీతి ఆరోపణలు, కాంట్రాక్ట్ కంపెనీల గురించి సవాళ్ళు, ప్రతి సవాళ్లు విసురుకున్నారు. కాని పోలవరం ప్రాజెక్ట్ కోసం అత్యున్నత త్యాగం చేస్తున్న నిర్వాసితులకు మాత్రం ఎవరు ఏమి చేశారో ఎప్పుడూ వారు మాట్లాడలేదు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో 1,06,600 కుటుంబాలు నీట మునుగుతాయి అని ప్రకటించింది. కాని ఇంత వరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వాసితుల, పునరావాసానికి గాను ఖర్చు చేసినది కేవలం రూ.7వేల కోట్లు లోపే . ఈ ప్రాజెక్ట్‌లో పునరావాసం, పరిహారానికి గాను నిర్వాసితులకు సుమారు 33వేల కోట్ల రూపాయలు ఖర్చు చేయాలని నిర్ణయం ఉన్నప్పటికీ ఇప్పటి వరకు ఖర్చు చేసింది నాలుగోవంతు కూడా లేదు. నిర్వాసితుల పట్ల నేర పూరిత, బాధ్యతారహిత వైఖరి బిజెపిది. ఆంధ్రప్రదేశ్ పునరీవ్యవస్థీకరణ చట్ట ప్రకారం పోలవరం ప్రాజెక్ట్‌ను జాతీయ ప్రాజెక్టు హోదా ఇచ్చారు. అంటే ప్రాజెక్ట్ నిర్మాణానికి, పునరావాసానికి మొత్తం వ్యయం కేంద్రమే ఖర్చు చేయాలి. కాని ప్రధాన మంత్రి మోడీ ఎప్పుడూ పోలవరం ప్రాజెక్టు గురించి గాని, నిర్వాసితుల గురించి గాని ఒక్క మాట కూడా మాట్లాడలేదు. పార్లమెంటులో బిజెపికి చెందిన కేంద్ర మంత్రులు నిర్వాసితుల పునరావాసం అసలు తమకు సంబంధం లేదని అడ్డగోలుగా ప్రకటించారు. అప్పుడు కూడా ప్రధాన మంత్రి స్పందించలేదు.

**రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్ చట్టాలన్నింటిని తుంగలో తొక్కారు.**

పోలవరం ప్రాజెక్ట్ ప్రాంతమంతా రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్‌లో ఉంది. ఈ ప్రాంతంలో 1/70 చట్టం, 2006 అటవీ హక్కుల చట్టం, పెసా చట్టం ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ పునర్వవస్థీకరణ చట్టంలో జాతీయ ప్రాజెక్ట్‌గా ఉంది. 2013 భూసేకరణ చట్టం సమగ్రంగా అమలు చేయాల్సి ఉంది. ఈ చట్టాలను అన్నింటిని బిజెపి, వైసిపి, టిడిపి ప్రభుత్వాలు పూర్తిగా తుంగలో తొక్కాయి. భారత రాజ్యాంగానికే తూట్లు పొడిచాయి. 3 లక్షల నిర్వాసితులను దగా చేశాయి, చేస్తున్నాయి. ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలలో ఈ మూడు రాజకీయ పక్షాలు ఒక్కటి కూడా అమలు జరపలేదు.సిపిఎం, వామపక్షాలు పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితుల సమస్యలపైన, చట్టాలలో పొందు పరిచిన హక్కుల పైన నిరంతరం ఆందోళనలు సాగిస్తున్నాయి, ఉద్యమాలు చేస్తున్నాయి.

**మహాపాదయాత్రకు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి.**

గత సంవత్సరం వరదలు సమయంలో వచ్చిన మహావిపత్తు పునరావృతం కాకుండా రెండు జిల్లాల్లోని అల్లూరి సీతారామరాజు జిల్లా (రంపచోడవరం నియోజక వర్గం), ఏలూరు జిల్లా (పోలవరం నియోజకవర్గం) 6 మండలాల్లో జూలైలో వచ్చే వరదకు ముందస్తు చర్యలు తీసుకోవాలని, 2022 వరద నష్టపరిహారం ఇవ్వాలని 8 మండలాల్లో 2013 చట్టం సమగ్రంగా అమలు జరపాలని తదితర డిమాండ్ల సాధనకోసం రాష్ట్ర రాజధానికి చేపడుతున్న ఈ మహా పాదయాత్రకు అన్ని వర్గాల ప్రజలు, వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు సంఘీభావం ప్రకటించాలని పోలవరం నిర్వాసితులు కోరుతున్నారు. ఈ యాత్రలో ప్రజలు పాల్గొని పోలవరం నిర్వాసితులకు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

పద పద పద పాదయాత్రై మన అడుగేద్దాం
!
పద పద పద మన దొకటే మాటై
పద పద పద పోరాట బాటై
పద పద పద మన దొకటే మాటై
పద పద పద పోరు బాటై మనం గెలిచితీరాలె
పునరావాసం తేలినాకే పోలవరం
అంత వరకు ఎవర్ని కదలనీయం
మాయా మాటలతో బురుడీ కొట్టించలేరు
ఎర్రజెండా మా అండై నడుస్తోంది
పద పద పద పాదయాత్రై మన అడుగేద్దాం.

# అబ్బబ్బో మన విద్యుత్తూ!

అబ్బబ్బో మన విద్యుత్తూ
లబోదిబో ప్రజ యావత్తూ!
బిల్లులు చూస్తే తారెత్తూ
పళ్ళు కొరికి ఇక పిడికిలి ఎత్తూ!

అసలుకన్నా కొసరే ఎక్కువ
అదనపు ఛార్జీలు తడిసి మోపెడు
'ట్రూ అప్' లతో వీర రాపిడి
ప్రజలందరికీ నిలువు దోపిడీ!

వినియోగపు ఛార్జీలకు తోడు
విద్యుత్తు సుంకం, డిమాండు చార్జీ
ఇంధన చార్జీ, ఇ.డి, ఇంట్రెస్టు
కస్టమర్ చార్జీ, ఇష్టారాజ్యం!

లైటేస్తే అది డిస్కో డాన్సు
ఫాన్ ఆనైతే డుర్రు డుర్రు
లో ఓల్టేజి సమస్య తీరదు
కరెంటు కోతల తీరు మారదు!

ఎండలు చూస్తే భగభగ మండే
ముసలి, ముతక మూర్ఛలు పోయే
కొడుకులు ఏ.సి. కొంటానంటే
పింఛను పోతుందంటూ బెంగ!

వ్యవసాయానికి పెట్టే మీటరు
ఉచిత కరెంటుకు మూడే ఎసరు
రైతులకెన్నో బాధల ముసురు
తిండిగింజలకు వచ్చే కొసరు!

ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లంట
నెలనెలా రేట్లు పెరిగేనంట
ముందస్తు రీఛార్జి కార్డులు
అయిపోతే అర్ధరాత్రి భజనలు!

స్మార్ట్ మీటర్ల ఖర్చుల మోత
తొమ్మిది, పదేళ్ళు అప్పుల ఖాతా
అద్దెదారులకు అదనపు వాత
పీక్ అవర్స్‌లో రేట్ల జాతా!

ఎన్ని పోర్షన్లు ఉన్నాగాని
ఇంటికి ఒకటే మీటరు అంట
స్లాబులు పైకి దూసుకుపోయి
బిల్లులు బాగా వాచిపోవులే!

విద్యుత్తే అన్నిటికీ దిక్కు




అదిలేకుంటే పెద్ద చిక్కు
కార్పోరేట్లకు మహా లాజిక్కు
పాలకులకు అది భలే మేజిక్కు!

నవరత్నాల పేరు చెప్పి
నవనాడులను మూసేస్తున్నరు
ఊపిరాడక ఉక్కిన ప్రజలు
మీ గద్దెకు కరెంటు షాకులెడతరు!!

\- చైతన్యప్రసాద్

## పెంచిన కరెంటు చార్జీలు ప్రజల నడ్డి విరుస్తుంది: సిపిఎం



నందిగామ జూన్ 19 ప్రజా పాలన ప్రతినిధి: రాష్ట్ర ప్ర భుత్వం పెంచిన కరెంటు చార్జీలను వెంటనే తగ్గిం చా లని సిపి ఎం ఆధ్వర్యంలో నిరసన గళాన్ని లేవనెత్తా రు. ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆ పార్టీ నాయకులు 18 వ వార్డులో ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేశారుఈ కార్యక్రమాన్ని ఉద్దేశిం చి సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు చనుమోలు సైదులు, కే గోపాల్ మాట్లాడుతూకరెంటు బిల్లులతో జనానికి షాక్ గురయ్యారన్నారువేసవి మండిపో తు న్నది. విద్యుత్ కోతలతో ప్రజలు అల్లాడుతున్నారు. ఈ నెల విద్యుత్ బిల్లులు చూడగానే షాక్ కొట్టింది. పెరిగిన బిల్లులతో జనం గగ్గోలు పెడుతున్నారు. వి ద్యుత్ వాడకం పెరగటం కాదు. ప్రభుత్వం ఒకేసారి సర్దుబాటు ఛార్జీల పేరుతో మూడు పోట్లు పొడిచింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుమ్మక్కయి ప్రజలకు షాక్ ఇస్తున్నాయి. గత సంవత్సరం కరెంటు చార్జీలు పెంచి 1400 కోట్ల రూపాయల భారం మోపింది. స్లాబులు మార్చేశారు. ప్రజల కళ్ళు కప్పి గత పది ఏళ్ల నుంచి వాడుకున్న కరెంటుకు బిల్లులు కట్టినా మళ్లీ సర్దు బా టు ఛార్జీల పేరుతో జనం నెత్తిన తాజాగా 6 వేల కోట్ల రూపాయల భారం వేశారు. నాలుగేళ్లలో 25 వేల కోట్ల రూపాయలు ప్రజల నెత్తిన మోపారు. ఈనెల బిల్లులో 2014 సంవత్సరంలో వాడుకున్న కరెంటుకు మళ్ళీ యూనిట్ 20 పైసలు, 2021 మే నెలలో వాడిన వి ద్యుత్తు యూనిట్కు మరో 20 పైసలు, 2023 ఏప్రిల్ నెలలో వినియోగించిన కరెంటుకు యూనిట్కు 40 పై సలకు కలిపి మొత్తం యూనిట్కు 80 పైసలు చొప్పు న జనం నెత్తిన బండ వేశారన్నారు. పెరిగిన విద్యుత్ చార్జీలతో ప్రజలు నడ్డి విరుస్తుంది అన్నారు. పెరిగిన విద్యుత్ చార్జీలు వెంటనే తగ్గించాలని వారు డిమాం డ్ చేశారుఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నందిగామ కమిటీ సభ్యులు సయ్యద్ ఖాసీం , జంగా దామోదర్, ఉప్పు పుల్లయ్య, ధాన ,ఉప్పుతోళ్ల స్వామి, ఉప్పు శ్రీను, రోశయ్య .తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ఆణిముత్యాలు రివార్డులు అందజేత



నరసాపురం, జూన్ 19 (ప్రజాపాలన ప్రతినిధి) : పట్టణంలోని లెనిన్ హై స్కూలు, టైలర్ పేట హై స్కూలు, కొత్తపల్లి సుబ్బారాయుడు హై స్కూళ్ళలో సోమవారం జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువును ప్రోత్సహించేందుకు ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలలో చదువుతున్న 10వ తరగతి, ఇంటర్ చదువుతూ పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆణిముత్యాలు పథకం ద్వారా అవార్డులు, రివార్డులను అందజేస్తుంది. దీనిలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ పదవతరగతి పరీక్షలలో తొలి మూడు స్థానాలు సాధించిన విద్యార్థులకు మునిసిపల్ చైర్ పర్సన్ బర్రి శ్రీ వెంకటరమణ, వైస్ చైర్ పర్సన్ కామన నాగిని బుజ్జి, వైస్ చైర్మన్ కొత్తపల్లి భుజంగరాయులు(నాని), 12 వ వార్డు కౌన్సిలర్ సఖినేటిపల్లి ఉమామహేశ్వరరావు విద్యా కమిటీ మెంబర్ కావలి నాని చేతుల మీదుగా విద్యార్థులకు మొదటి బహుమతిగా 3 వేల రూపాయలు, రెండవ బహుమతిగా 2 వేల రూపాయలు, మూడవ బహుమతిగా వెయ్యి రూపాయలను, మెడల్, సర్టిఫికెట్లను విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, ఆయా పాఠశాలల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యా కుసుమాలను సత్కరించిన ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



నందిగామ జూన్ 19 ప్రజాపాలన ప్రతినిధి:ఇటీవల విడుదలైన ఏపీ ఎంసెట్ మరియు జేఈఈ అడ్వాన్ డ్ పరీక్ష ఫలితాలలో ఉత్తమ మార్కులతో ర్యాంకులు సాధించిన చైతన్య కళాశాల విద్యార్థులను శాసనస భ్యులు మొండితోక జగన్ మోహన్ రావు సత్కరించి, అభినందించారు ముందుగా విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించేలా విద్యా బోధన చేసిన చైతన్య కాలేజ్ యాజమాన్యాన్ని, అధ్యాపకులను ప్రత్యేకంగా అభినందించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ నియోజకవర్గంలోని విద్యార్థులు చదువుల్లో రా ణించి అత్యుత్తమ మార్కులు సాధించి, రాష్ట్రం మ రియు దేశవ్యాప్తంగా విడుదలైన ఎంసెట్ మరియు జే ఈఈ అడ్వాన్స్ పరీక్ష ఫలితాలలో ర్యాంకులు పొంద టం హర్షనీయమన్నారు.చదువుకు ప్రభు త్వం కల్పి స్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని భ విష్యత్తుకు బాటలు వేసుకోవాలని విద్యార్థులకు పి లుపునిచ్చారు అనంతరంని చైతన్య విద్యాసంస్థల అధినేతలు శాలువాతో ఘనంగా సత్కరించారుఈ కా ర్యక్రమంలో చైతన్య కళాశాలల చైర్మన్ అమరనేని ర మేష్ బాబు, డైరెక్టర్ అమరనేని కార్తీక్, అకాడమిక్ డై రెక్టర్ అమరనేని శాంతి ప్రత్యూష విద్యార్థుల తల్లిదండ్రులు, పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు

# ఒకే ఒక్క ఛాన్స్.. నరసరావుపేటను అభివృద్ధి చేసి చూపిస్తా

**నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు**



పల్నాడు జిల్లా. నరసరావుపేట. జూన్ 19 (ప్రజా పాలన ప్రతినిధి): ఒకే ఒక ఛాన్స్ ఇవ్వండి నరసరావుపేట ని అభివృద్ధి చేసి చూపిస్తానని నరసరావుపేట తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు అన్నారు.నరసరావుపేట మండలం కేసనపల్లి గ్రామంలో ఆదివారం నాడు నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు ఐదు కోట్ల మంది ఆంధ్రుల భవిష్యత్తుకు గ్యారెంటీ ఇస్తూ చంద్రబాబు నాయుడు ప్రకటించిన మేనిఫెస్టోలోని హామీలను ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేశారు.వైసీపీ అవినీతి, అక్రమాలను ప్రజాక్షేత్రంలో ఎండగట్టి సహజ వనరులను దోచుకొని దాచుకున్న వైసీపీ నాయకుల దగ్గర నుంచి ప్రతి ఒక్క రూపాయి కక్కించి నియోజకవర్గ అభివృద్ధికి ఖర్చు చేస్తామని ప్రజల మద్దతుతో నరసరావుపేటలో టీడీపీ జెండా ఎగురవేస్తామని డా.చదలవాడ అరవింద బాబు ధీమా వ్యక్తం చేశారు.గుండాయిజంతో రాక్షస పాలన చేస్తూ సామాన్యులకు రక్షణ లేకుండా చేస్తున్న జగన్ రెడ్డి గుండా ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపి ప్రజాస్వామ్య బద్ధంగా పాలన సాగించగల చంద్రబాబు నాయుడి ప్రజా పాలన ఏర్పాటుకు ప్రజలందరూ సహకరించాలని డా.చదలవాడ పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో గెలుపు కోసం వైసీపీ కుట్ర రాజకీయాలతో, కుటిల నీతితో,ప్రశాంత కిషోర్ ఆధ్వర్యంలో టీడీపీ సానుభూతివరుల ఓట్లు తొలగించడానికి జగన్ రెడ్డి కుట్ర పన్నుతున్నారని సర్వే పేర్లతో మీ ఇళ్ల దగ్గరికి వచ్చే వైసీపీ గుండాలకు వివరాలు వెల్లడించొద్దని ఓట్ల తొలగింపు అంశం పై టీడీపీ నాయకులు,కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని డా.చదలవాడ సూచించారు.జగన్ రెడ్డి అవినీతి, అక్రమాలకు, దుశ్చర్యాలకు కాలం చెల్లిందని జగన్ రెడ్డిని చిత్తుచిత్తుగా ఓడించడానికి రాష్ట్ర ప్రజలు దృఢ సంకల్పంతో ఉన్నారని 2019లో వివేకానంద రెడ్డి గొడ్డలివేటు వేసి సింపతితో అధికారంలోకి వచ్చారన్నారు. 2024 టీడీపీ సానుభూతివరుల ఓట్ల తొలగింపుతో అధికారంలోకి రావాలని కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు.వైసీపీలో ఉన్న నాయకులు,కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని అధికారంలోకి రావడం కోసం ఎవరినైనా బలి చేయడానికి జగన్ రెడ్డి వెనుకాడరని డా??చదలవాడ ఎద్దేవా చేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర నాయకులు గోనుగుంట్ల కోటేశ్వరరావు,వేల్పుల సింహాద్రి యాదవ్,నల్లపాటి రామ చంద్ర ప్రసాద్,మూదోట సునీల్,బండరుపల్లి విశ్వేశ్వర్ రావు,కడియాల లలిత్,గద్దె నాగేశ్వరరావు,పాలగని మల్లికార్జున రావు,చింతల శ్రీనివాస్ రావు, సికినం అమర్నాథ్,మెడబలిమి నవీన్,పుచ్చకాయల బసవేశ్వ రావు,ముచ్చు వీరయ్య,జడ దాసు,మనుకొండ జాహ్నవి మరియు టీడీపీ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పుస్తక పఠనంపై అవగాహన సదస్సు



ప్రజాపాలన ప్రతినిధి: శ్రీకాళహస్తి : తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గం అక్కుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఆధ్యాత్మిక అవధూత మాస పత్రిక వారి ఆధ్వర్యంలో పుస్తక పఠనం పై అవగాహన సదస్సు కు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ లక్ష్మయ్య గారి అధ్యక్షతన ఘనంగా జరిగింది. ప్రధానోపాధ్యాయులు మాట్లాడు తూ పాఠ్య పుస్తకములే గ్రంథాలయంలో లభించే పుస్తకాల వలన ఎంతో జ్ఞానం లభిస్తుంది అన్నారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన మురళీధర్ రెడ్డి మామగారు కీర్తిశేషులు టిఎన్ జయరామిరెడ్డి ఈ పాఠశాల అభివృద్ధికి ఎంతో కృషి చేశారు అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మురళీధర్ రెడ్డి విశ్రాంత జిల్లా సబ్ రిజిస్ట్రర్ హాజరై పుస్తక పఠనం తో కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. పుస్తక పఠనం వలన ప్రముఖుల యొక్క చరిత్ర,, గత కాలంలో జరిగిన అనేక విశేషాలను గురించి తెలుసుకునే తెలుసుకోవచ్చు అన్నారు. అంతేకాకుండా మనిషి యొక్క తన జీవనశైలిని ,నీతి నియమాలను, నైతిక విలువలను , ఎన్నో పురాణ గ్రంథాల వలన మన జీవిత శైలిని మార్చుకునే అవకాశం ఉంటుందన్నారు. అవధూత మాసపత్రిక ఎడిటర్ అక్కుర్తి ఆనంద్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి వ్యక్తి పుట్టిన నాటి నుండి ఎన్నో విషయాలను తల్లిదండ్రుల , గురువు , సమాజం నుండి తెలుసుకుంటారు . కానీ జిజ్ఞాషులు విషయాలను పుస్తకముల నుండి మాత్రమే గ్రహిస్తారు. ఈ పుస్తక పఠనం వలన చరిత్ర కలిగిన మహానుభావులను, వారి యొక్క నడవడికలను, వారు సాధించిన విజయాలను, చదువుకొని ప్రతి ఒక్కరూ అలాగే ప్రవర్తించడానికి గొప్పవారు కావడానికి అవకాశం ఉండుందన్నారు అందుకే ప్రభుత్వము పాఠశాలలో , మరియు గ్రంథాలయములు ఏర్పాటు చేసి అక్కడ పుస్తకములను అందరికీ అందుబాటులో ఉంచుతారు. విద్యార్థులే కాకుండా ప్రజలందరూ పై విషయాన్ని దృష్టిలో ఉంచుకొని పుస్తక పఠనంపై తీరిక సమయంలో దృష్టి సారించాలన్నారు.అందుకే ఈ మాసపత్రిక ద్వారా అనేక పాఠశాలలను సందర్శిస్తూ పుస్తక పఠనం పై అవగాహన కలిగిస్తూ ఆయా పాఠశాలలోని ప్రతిభగల విద్యార్థులను గుర్తించి వారిని సన్మానిస్తూ మెమెంటోలను అందిస్తూ విద్యార్థులందరినీ ప్రోత్సహించడానికి సంకల్పించడమైనది అన్నారు. పాఠశాలలోని గ్రంథాలయములకు వివిధ రకములైన పుస్తకములను మా ఆధ్యాత్మిక అవధూత మాస పత్రిక వారి ద్వారా అందించడం జరుగుతుందన్నారు. ఈ పాఠశాలలోని తొమ్మిదవ తరగతి కనపరిచిన విద్యార్థులకు మౌనిక ,మహేష్ ,హేమ, మెమెంటోలతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు ప్రకాశం రాజు,అంజనీ ప్రసాద్, వెంకటాద్రి,గోపాలకృష్ణ,శాంత కుమారి,సుభాషిణి ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు చైర్మన్ సర్పంచు గ్రామ పెద్దలు తాటిపర్తి శంకర్ రెడ్డి పాఠశాల పాల్గొన్నారు.

## జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి 82 ఫిర్యాదులు

**స్పందనకు వచ్చిన ఫిర్యాదులను స్వీకరించిన పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి**




పల్నాడు జిల్లా. నరసరావుపేట. జూన్ 19 (ప్రజాపాలన ప్రతినిధి): పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన లిజగన్నన్నకు చెబుదాంలి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన లిపల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి ఐపీఎస్ . ఈ స్పందన కార్యక్రమంలో ప్రజల నుండి కుటుంబ,ఆర్థిక,ఆస్తి తగాదాలు మొదలగు ఆయా సమస్యలకు సంబంధించి 82 ఫిర్యాదులు అందాయి.జూపూడి గ్రామం అమరావతి మండలం నకు చెందిన ఫిర్యాది పెద్దమనిషిగా ఉండి కిరణ్మయి ట్రేడర్స్ విజయవాడ వారికి 12 లక్షలకు విద్వాన్ ట్రేడర్స్ హైదరాబాద్ వారికి 11 లక్షలకు మొక్కజొన్న సరుకు పంపగా వారు డబ్బులు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని మా డబ్బులు మాకు ఇప్పించాలని జగనన్నకి చెబుదాం కార్యక్రమంలో ఎస్పీ కి ఫిర్యాదు చేశారు. ఫిర్యాది ఇంటర్ వరకు చదువుకొని ఉద్యోగం కోసం ప్రయత్నిస్తుండగా ఇంటి పక్కన ఉండే మరొక ఆమె ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పగా పది లక్షల రూపాయలు ఆమెకు ఇచ్చానని, తరువాత ఆమె ఉద్యోగం చూపించకుండా మరియు డబ్బులు ఇవ్వకుండా మోసం చేసినట్లు ఎస్పీ కి ఫిర్యాదు చేసిన వినుకొండ పట్టణానికి చెందిన ఒక మహిళ. ఫిర్యాది వారి ఇంటి ముందు ఉన్న పంచాయతీ రోడ్డులో మట్టి తోలుకొనుచుండగా ఇంటి పక్కన ఉండేవారు ఇబ్బంది పెడుతున్నారని రోడ్డుపైన నడవనివ్వకుండా చాలాసార్లు దౌర్జన్యం చేసి కొట్టారని మాకు న్యాయం చేయమని రెంటచింతల గ్రామానికి చెందిన ఒక మహిళ పిర్యాదు. ప్రతి ఫిర్యాదుదారుని సమస్య పట్ల శ్రద్ధ వహించి,నిర్ణీత గడువులోగా సదరు ఫిర్యాదులను పరిష్కరించడానికి కృషి చేయాలని సూచించారు.స్పందన కార్యక్రమానికి వచ్చిన ప్రజలకు వారి ఫిర్యాదులను రాసిపెట్టడంలో పోలీస్ సిబ్బంది సహాయసహకారాలు అందించారు.స్పందన కార్యక్రమంలో తమ సమస్యలు విన్నవించుకోవడానికి విచ్చేసిన ప్రజలకు నరసరావుపేట పట్టణానికి చెందిన పోత్తూరి నాగేశ్వరరావుగారు (ఎల్ఐసి ఏజెంట్, చైర్మన్ క్లబ్ మెంబర్, చీఫ్ లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వైజర్ ) ఉచిత అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయగా పల్నాడు జిల్లా ఎస్పీ రవి శంకర్ రెడ్డి ఐపిఎస్ , మరియు ఇతర అధికారులు మరియు అన్నదాన కార్యక్రమం ఆర్గనైజర్స్ బచ్చు వెంకట సత్యనారాయణ స్వయంగా భోజనాలు వడ్డించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పి డి రామచంద్ర రాజు , క్రైమ్ అదనపు ఎస్పీ ఎస్ కె చంద్రశేఖర్ , డీఎస్పీలు కె.వి మహేష్ , పల్లపు రాజు , రవిచంద్ర , సీఐలు,ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## కోల ఆనంద్ కుమార్ జన్మదిన సందర్భంగా అన్నదానం



ఏర్పేడు ప్రజా పాలన ప్రతినిధి.: రేపు జరిగే కోల ఆనంద్ కుమార్ జన్మదిన సందర్భంగా ఏర్పేడు దగ్గర్లో ఉన్న డేవిడ్ రీస్ లెప్రసీ హాస్పిటల్ నందు సోమవారం జన్మదిన వేడుకల సందర్భంగా హాస్పిటల్ నందు కేకులు కట్ చేసి వృద్ధులకు మహిళలకు అనాధలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కోలా ఆనంద్ మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా ప్రజలకు మంచి చేయాలని ఉద్దేశంతో మీ ముందుకు నన్ను శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఆశీర్వదిస్తారని కోరుకుంటున్నాను అని తెలిపారు. ఏర్పేడు మండలం యూత్ కన్వీనర్ అయిన మెరూన్ వినోద్ కుమార్ మాట్లాడుతూ భవిష్యత్తులో మా అన్న ను ఎమ్మెల్యేగా చూడాలని ఆశ భావం వ్యక్తం చేశారు.



**శ్రీకాళహస్తి నియోజకవర్గం, రేణిగుంట మండలం,అత్తూరు దళితవాడలో వెలిసిన మారెమ్మ జాతర సందర్భంగా ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డిని ఆహ్వానించిన గ్రామస్తులు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రూపాయలు 10000/- విరాళం అందజేసి జాతరకు హాజరవుతానని తెలిపారు.**

## జగనన్న ఆణిముత్యాల కు నగదు, విద్యార్థులకు విద్యాకానుక కిట్లు పంపిణీ



కారంపూడి... జూన్19..ప్రజాపాలన... ప్రతినిధి... పట్టణం లో నీబ్రాహ్మ నాయుడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో జగనన్న ఆణి ముత్యాలు లో భాగంగా పదవ తరగతి లో పాఠశాలలో ప్రథమ స్థానంలో నిలిచిన అక్షయ్ కుమార్ కి మూడు వేలు రూపాయలు, ద్వితీయ స్థానంలో నిలిచిన తండా షౌకత్ కి రెండు వేల రూపాయలు, తృతీయ స్థానంలో నిలిచిన రమ్య కార్తీక్ మరియు సాయి రేఖ లకు వేయి రూపాయలు చొప్పున విద్యార్థులు కు నగదు ను జెడ్.పి. టి.సి. షఫీ, యం.పి.పి.శారద శ్రీనివాస్ రెడ్డి,విద్యా కమిటీ చైర్మన్ గోపి,యం.పి.టి.సి లు అల్లయ్య, అరిఫ్ లు పాఠశాల ప్రధనోపాధ్యాయుడు నరసింహరావు గార్లు పంపిణీ చేశారు, మరియు విద్యార్థుల కు విద్యా కనుక కిట్ లో భాగంగా యూనిఫాం,నోట్ బుక్స్, టెక్ట్స్ బుక్స్, డిక్షనరీ ,బెల్ట్, భూట్లు అందించారు. ఈ కార్యక్రమంలో తదితర ముఖ్య నాయకులు,పెద్దలు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ద్రౌపతి దేవి సమేత శ్రీ ధర్మరాజుల స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవముల సందర్బంగా గోడ పత్రికల ఆవిష్కరణ

ప్రజాపాలన న్యూస్ శ్రీకాళహస్తి :శ్రీకాళహస్తీశ్వరాలయ అనుబంధాలయమైన ద్రౌపతి దేవి సమేత శ్రీ ధర్మరాజుల స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవముల సందర్భంగా గోడ పత్రికలను ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు దేవస్థానం ఈవో కేవీ సాగర బాబు ఆవిష్కరించారు. ఆలయంలోని దక్షిణామూర్తి వద్ద గోడపత్రికలకు అర్చకులు, వేద పండితులు పూజలు నిర్వహించి ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులుచే



ఆవిష్కరింపజేసారు. ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఈ ఏడాది ద్రౌపతి దేవి సమేత శ్రీ ధర్మరాజుల స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవముల వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు బ్రహ్మోత్సవాల పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ ఏడాది అగ్నిగుండం తొక్కే భక్తులకు కంకణానికి వసూలు చేసే రుసుము పూర్తిగా ఉచితం అని తెలిపారు దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ ఈనెల 23వ తేదీ నుంచి ద్రౌపతి దేవి సమేత శ్రీ ధర్మరాజుల స్వామి వార ధ్వజారోహణంతో ప్రారంభమవుతుంది 30వ తేదీ అర్జున్ తపస్సు, 27 తేదీ ద్రౌపతి కళ్యాణం, రెండవ తేదీ అగ్నిగుండ ప్రవేశం కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి సూచనలతో తమ ధర్మకర్తల మండలి ఆధ్వర్యంలో రెండో ఏడాది ద్రౌపతి సమేత ధర్మ రాజు స్వామి వార్షిక బ్రహ్మో త్సవాలు వైభవంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, దేవస్థానం ఈవో కేవీ సాగర్ బాబు, పాలక మండలి సభ్యులు బుల్లెట్ జై శ్యామ్, సాధన మున్నా, కొండూరు సునీత, పసల సుమతి, ప్రత్యేక ఆహ్వాన సభ్యులు జూలకంటి సుబ్బారావు, చింతామణి పాండు, దేవస్థాన అధికారులు ఏఈఓ సతీష్ మాలిక్, లోకేష్ రెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్ సుదర్శన్ నాయుడు, దేవస్థాన ప్రధాన అర్చకులు కరుణాకర్ గురుకుల్ వేద పండితులు అర్ధగిరి, హేమంత్ శర్మ, పరిచారకులు గోవింద్ శర్మ, రాకేష్ శర్మ, పట్టణ ప్రముఖులు కొండూరు నంద, భాస్కర్ ముదిరాజ్, కొల్లూరు హర్ నాయుడు, పసల కృష్ణయ్య, కొట్టే సత్యం, వెంకటేష్, బాలశెట్టి నరసింహులు, బాలా గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన ఉపాధ్యాయులుగా నియమితులైన దయాకర్ రావు



ఏర్పేడు ప్రజా పాలన న్యూస్. ఇటీవల జరిగిన ఉపాధ్యాయులు బదిలీల సందర్భంగా మరియు నూతనంగా ఎంపికైన కొత్త ఎంఈఓ లు వివిధ మండలాల కు బదిలీ అయిన సందర్భంగా ఏర్పేడు మండల విద్యాశాఖ అధికారి 2 గా కె వి వి పురం మండలం, కాలంగి హై స్కూల్ ప్రధానోపాధ్యాయులైనటువంటి దయాకర్ రావు నియమితులైనారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి 1 ప్రేమలత, సీఆర్పీలు ఎంఈఓ ఆఫీస్ సిబ్బంది మొదలవారు పాల్గొన్నారు.

## జగనన్న ఆణిముత్యాల కార్యక్రమంలో సర్పంచ్ వేల్పుల పద్మకుమారి



పెనుగంచిప్రోలు జూన్ 19 ప్రజాపాలన ప్రతినిధిజగనన్న ఆణిముత్యాలు కార్యక్రమములో భాగంగా కాకాని వెంకటరత్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో(బా లుర) 10 వ తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థిని విద్యార్థులకు నగదు ప్రోత్సహకం మరియు మెడల్ బహుకరణ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా మేజర్ గ్రామ పంచాయితీ సర్పంచ్ వేల్పుల పద్మకు మారి పాల్గొనిఅత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థి ని విద్యార్థులు మెడల్స్ ప్రదానం చేశారు..ప్రథమ స్థా నం:-రేగండ్ల నాగ త్రిసూల్.ద్వితీయస్థానం:-బాడిశ త రుణశ్రీ తృతీయ స్థానం:- పెద్ది వంశీ సాధించారుఈ కార్యాక్రమములో పేరెంట్స్ కమిటీ చైర్మన్ బత్తుల వెం కటనర్సు ప్రదనోపాధ్యాయురాలు జలజ ఎమ్.ఎస్ అధ్యక్షు రాలు కాకాని పద్మ ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి: ఐసా



ఆత్మకూరు ప్రజాపాలన ప్రతినిధి : స్థానిక ఆత్మకూరు ఐసా కార్యలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్(ఏఐఎస్ఏ) జిల్లా కార్యదర్శి ఎస్ నాగార్జున పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆత్మకూరు పట్టణంలోని ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యా ప్రమాణాలు పాటించకుండా ఇష్టారాజ్యంగా వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తూ అక్రమంగా పాఠ్య పుస్తకాలు అమ్ముతూ ప్రభుత్వ నిబంధనలను నీరుగారుస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో విద్యాశాఖ అధికారుల కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు ..ఈ కార్యక్రమంలో ఐసా ఆత్మకూరు పట్టణ నాయకులు రాజు నాని సురేష్ రాజా పాల్గొన్నారు.

## వరదరాజుల స్వామి ఆలయ పనుల పరిశీలన వెయ్యి సంవత్సరాలు మనుగడ ఉండేలా ప్రాచీన డిజైన్‌లో ఆలయ పునర్నిర్మాణం



ప్రజాపాలన న్యూస్ శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ ప్రసన్న వరదరాజుల స్వామి ఆలయం పునర్నిర్మాణ పనులను దేవాదాయ శాఖ రాష్ట్ర స్థాపతి పరమేశ్వరప్ప ,శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులుతో కలిసి పరిశీలించారు. ప్రస్తుతం బేస్ లెవెల్ లో జరుగుతున్న రాతి కట్టడం నిర్మాణ పనులను పరిశీలించారు. ఆలయ ఇంజనీరింగ్ అధికారులకు రాతి కట్టడంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచించారు. ఆలయ నిర్మాణానికి పాత రాతిబండలను నాణ్యత ప్రమాణాలు కనుగుణంగా ఉంటేనే వాడాలని సూచించారు ఆయా దశల నిర్మాణంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు అదేవిధంగాఊరందూరు గ్రామంలో వెలిసి ఉన్న పురాణ ప్రసిద్ధమైన శ్రీ నీలకంఠేశ్వర స్వామి ఆలయంలో 30 లక్షలు జీర్ణోదరణ ఆధునికరణ పనులను కూడా పరిసరించి దేవస్థానం ఇంజనీరింగ్ శాఖ అధికారులు తగు సూచనలు చేశారు.రాష్ట్ర స్థపతి పరమేశ్వరప్ప మాట్లాడుతూ మరో వెయ్యి సంవత్సరాలు మనుగడ ఉండేలా వ ప్రాచీన శిల్పకళా డిజైన్ లో పునర్నిర్మాణం చేయడం జరుగుతుందని తెలిపారు. ఆలయాన్ని సాధ్యమైనంత తొందరగా పూర్తిచేసే దిశగా పనులు సాగుతున్నాయి అని అన్నారు. దేవాదాయ శాఖ పరిధిలో పలు ఆలయాల్లోనూ ఆధునికరణ పనులు చేపట్టినట్లు తెలిపారు. శ్రీకాళహస్తీశ్వరాలయ లో లీకేజీల నివారణకు సత్వరమే చర్యలు తీసుకోవాలని సూచించ మన్నారు.శ్రీకాళహస్తీశ్వర స్వామి వారిలి లిదేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ పురాణ ప్రసిద్ధమైన ప్రసన్న వరదరాజు స్వామి ఆలయాన్ని ఆధునిక పద్ధతిలో ప్రాచీన శిల్పకళా వైభవం ఉట్టిపడే విధంగా పునర్నిర్మాణం చేయడం జరుగుతుందన్నారు. వచ్చే ధనుర్మాసం నాటికి ఆలయ నిర్మాణం పూర్తి చేసే విధంగా కృషి చేస్తున్నట్లు వివరించారు. ఈ పరిశీలనలో ఆలయ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నూకరత్న,డి శ్రీనివాసులు రెడ్డి ఏఈ కిషోర్ కుమార్, ప్రతాప్,పవన్ కుమార్, రాజేశ్వరి,శోభ రాణి వర్క్ ఇన్స్పెక్టర్ సూర్య ప్రసాద్, బాలాజీ, అసిస్టెంట్ సపతి, కుమార్, మరియు, దేవస్థాన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్యను పరిష్కరించండి

### కొన్ని ఏళ్లుగా ప్రజలను వేధిస్తున్న తాగు నీరు కష్టాలు




ఎన్టీఆర్ జిల్లా, మైలవరం, ప్రజా పాలన ప్రతినిధి : ప్రజల ఇబ్బందులను తీర్చడంలో ఆ పార్టీ నేతలు, అధికారులు పూర్తిగా విఫలమైయ్యారని టీడీపీ తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షుడు లంక లితీష్ అన్నారు. పట్టణంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా రోజుకు రెండు పూటలా తాగునీటి ని సరఫరా చేయాలని స్థానిక ఎంపీడీవో లక్ష్మీ కి పార్టీ నేతలతో కలిసి ఆయన వినతిపత్రం అందజేశారు. వర్షాకాలం, ఎండాకాలం, శీతాకాలాలని తేడా లేకుండా తమ ప్రభుత్వ హయాంలో తాగునీటిని సరఫరా చేశామన్నారు. వైసీపీ వచ్చినప్పుడు నుంచి గత కొన్ని ఏళ్లుగా తాగునీటి సరఫరా చేయకుండా ప్రజలను గాలికి వదిలేసారని, నీటి సరఫరా గురించి అడిగినప్పుడల్లా సంబంధితాధికారులు ఎదో ఒక సాకు చూపించి కాలయాపన చేస్తున్నారే తప్పా సమస్య పరిష్కారానికి కృషి చేయడంలో పూర్తిగా విఫలమైయ్యారని లితీష్ మండిపడ్డారు. వైసీపీ నేతలు పేదల ఇళ్ళు కూల్చడంలో ఉన్న శ్రద్ధ ప్రజా సమస్యలపై లేదని, ప్రజలకు హాని చేసే పనులు తప్ప మేలు చేసే ఆలోచన వారికి ఏమాత్రం లేదని ఆయన విమర్శించారు. తాగునీటి సమస్యను తక్షణమే పరిష్కరించకుంటే ప్రజల తరుపున టీడీపీ పార్టీ నుంచి త్వరలోనే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

## ఘనంగా షిరిడి సాయి మందిరం 20వ వార్షికోత్సవ వేడుకలు



కారంపూడి... జూన్19... ప్రజాపాలన... ప్రతినిధి: పట్టణంలోని శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో సోమవారం 20వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి ఉదయం సుప్రభాత సేవ కాకడ హారతి సాయినాధుల అభిషేక కార్యక్రమం మరియు దివ్య సందర్శన పల్లకి సేవ విష్ణు సహస్రనామం స్తోత్రం సాయి చాలీసా నక్షత్రమాలిక పారాయణం భజన కార్యక్రమాలు జరిగాయని ఆలయ పూజారి దిలీప్ కుమార్ ఆచార్యులు తెలియజేశారు అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఏచూరి శంకర్, ఆతుకూరి సురేష్, ఆతుకూరి పెద్ద జమాల్ సైదేశ్వరరావు, మిరియాల గురవారెడ్డి , ఊటుకూరు సత్యనారాయణ, పోలూరు ఉమామహేశ్వరరావు, కొంగర సీతయ్య ,ఊటుకూరు ఆంజనేయులు, మహిళా భక్తులు వెంకటలక్ష్మి, అనంతలక్ష్మి, మల్లేశ్వరి, సావిత్రి నాగేశ్వరి, నారాయణమ్మ వేదవల్లి ,వేలుగూరి అరుణ ఊటుకూరు వాణి ,శిరీష, కోటేశ్వరి, చిరుమామిళ్ల అనంత రావమ్మ, సురె మౌనిక, సరిత, రాధ ,కోట సుజాత, ఆతుకూరి సరస్వతి ,కజం అరుణ, అన్నపూర్ణ, అంజలి, ముక్కంటి పార్వతి ,మహిళ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కరెంటు బిల్లులతో ప్రజలకు షాక్ఇచ్చిన ప్రభుత్వం



గూడూరు ప్రజాపాలన ప్రతినిధి : సామాన్య ప్రజల నడ్డి విరుస్తూ బిల్లులతో జనానికి షాక్ ఇచ్చిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్ చార్జీల పెంపుదలను ప్రతిఘటించాలని ప్ నాడు సిపిఎం మండల కార్యదర్శి జే మోహన్ పట్టణ కార్యదర్శి రాజశేఖర్ పిలుపునిచ్చారు వీరు మాట్లాడుతూ వేసవికాలం మండిపోతు విద్యుత్ కోతలతో ప్రజలు అల్లాడుతుంటే ఈనెల విద్యుత్ బిల్లులు చూడగానే ప్రజలకు కరెంట్ షాక్ కొట్టినట్లు ఉందని అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుమ్మక్కై ప్రజలకు షాక్ ఇస్తూ ఒకేసారి సర్దుబాటు చార్జీల పేరుతో మూడు పోట్లు పొడిచిందని కరెంట్ కు బిల్లులే కాకుండా ఫిక్స్ చార్జీలు కస్టమర్ చార్జీలు సర్ చార్జీలు విద్యుత్ సుంకం సర్దుబాటు చార్జీలు ఇలా రకరకాల పేర్లు పెట్టి జనాన్ని పీల్చి పిప్పి చేస్తున్నాయన్నారు. అసలు కరెంట్ చార్జీల కంటే కొసరు చార్జీలు అధికమయ్యాయని దొడ్డి దారిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్ చార్జీలు పెంచి మోయలేని భారాలను వేస్తున్నాయన్నారు. కావున సర్దుబాటు చార్జీలు విధానం రద్దు చేయాలని ట్రూ ఆఫ్ చార్జీల వసూలు నిలిపివేయాలని లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో జరుగు పోరాటాల్లో పెద్ద ఎత్తున ధర్నాలు చేపడతామని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దానమన్న, రాజు, మునియప్ప, సిఐటియు నాయకులు అబ్రహం, చిన్న, హమాలీలు రవి, చిన్న, మధు, తదితరులు కార్మికుల పాల్గొన్నారు.

## విద్యుత్ కోతలపై డిఈకి వినతిపత్రం



నరసాపురం, జూన్ 19 (ప్రజాపాలన ప్రతినిధి) :పట్టణంలోని నాలుగవ వార్డు పొన్నవల్లిలో అర్ధరాత్రి సమయంలో విధిస్తున్న అప్రకటిత విద్యుత్ కోతలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు బర్రె మురళి సోమవారం విద్యుత్ శాఖ డీఈ బళ్ళ సురేష్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలుగు యువత అధ్యక్షుడు బర్రె మురళి మాట్లాడుతూ స్థానిక నాలుగవ వార్డు పొన్నపల్లిలో నిత్యం రాత్రి పది గంటల నుండి 2 గంటల సమయం వరకు అప్రకటిత విద్యుత్ కోతల కారణంగా ప్రజలు ముఖ్యంగా వృద్ధులు, చిన్నారులు ఉక్కపోతతో తీవ్ర ఇబ్బందులకు లోనవుతున్నారని దీనిపై తక్షణమే చర్యలు తీసుకొని సమస్యను పరిష్కరించాలని కోరుతూ విద్యుత్ శాఖ డీఈకి వినతిపత్రం అందజేయడం జరిగిందని దీనిపై డిఈ స్పందిస్తూ సమస్య పరిష్కారానికి తగిన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారని బర్రె మురళి తెలిపారు.

## చేనేత మగ్గం షెడ్లను పరిశీలించిన ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఎమ్మెల్యే ఆర్కే



మంగళగిరి ప్రజా పాలన ప్రతినిధి : మంగళగిరి - తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని రాజీవ్ గృహకల్ప లో నిర్మిస్తున్న చేనేత మగ్గం షెడ్లను ఎమ్మెల్యే ఆర్కె పరిశీలించారు.గుంట మగ్గాలతో పాటు, స్టాండ్ మగ్గాలను ఏర్పాటు ప్రక్రియను అధికారులతో కలసి పరిశీలించిన ఎమ్మెల్యే ఆర్కే వారికి పలు సూచనలు చేశారు.ఈ నెల చివరికి వీటిని చేనేత సోదరులకు అందించేలా పనులను వేగవంతం చేయాలని అధికారులను కోరారు.రాజీవ్ గృహకల్పలో నివాసం ఉంటున్న చేనేత కార్మికులకు మగ్గం షెడ్లు అందుబాటులో రానుండడంతో తమ బాధలు తీరినట్లేనని, మగ్గం షెడ్ల నిర్మాణానికి కృషి చేసిన ఎమ్మెల్యే ఆర్కేకు వారు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం రజక మరియు పద్మశాలి కమ్యూనిటీ భవనాలను ఎమ్మెల్యే ఆర్కే శీలించారు. నిర్మాణ పనులు పూర్తికావచ్చిన రజక మరియు పద్మశాలి కమ్యూనిటీ భవనాలను నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగా అధికారులతో త్వరితగతిన ఈ నిర్మాణ పనులను పూర్తి చేసి నగర ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.

## ఆర్.ఆర్ లేబర్ కాలనీలో ఉండే మున్సిపల్ ఉన్నత పాఠశాలలో టీచర్లను నియమించాలి



ఆదోని ప్రజాపాలన ప్రతినిధి : ఈ రోజు రాయలసీమ పరిరక్షణ స్టూడెంట్ ఫెడరేషన్(ఆర్ పీ స్ ఫ్) మరియు డేమొక్రేటిక్ స్టూడెంట్ ఫెడరేషన్(డీ స్ ఫ్) ఆధ్వర్యంలో ఆర్.ఆర్ లేబర్ కాలనీలో ఉండే మున్సిపల్ ఉన్నత పాఠశాలలో టీచర్ల కొరత ఉందని వెంటనే ముప్పై మంది విద్యార్థులకు గాను ఒక టీచర్ ని నియమంచాలని ధర్నా నిర్వహించి అనంతరం సబ్ కలెక్టర్ అభిషేక్ గారికి వినతిపత్రం ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చెప్పేవారు కాకపోతే ఆదరణ మాత్రం మరి ఎక్కడ కనిపించడం లేదు. అన్ని పాఠశాలల భవనాలకు నాడు నేడు పథకం నిధులతో కొత్త కొత్త అంగుళం తీసుకురావడం, మరోవైపు విద్యార్థులకు జగనన్న విద్యాకనుకుల పంపిణీ,ట్యాబ్ల పంపిణీ వంటి కార్యక్రమాలు చేపడుతున్నారే కానీ విద్యార్థులకు అవసరమైన ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయడంలో మాత్రం వెనుకంజలో ఉంటున్నారు. పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉండడంవల్ల విద్యార్థులు మధ్యలోనే ప్రైవేట్ పాఠశాలల వైపు ఇంకొంతమంది ప్రభుత్వ విద్యా అందక బాల కార్మికులుగా మారుతున్నారు. కావున ఆదోని పట్టణంలోని ఆర్ఆర్ లేబర్ కాలనీలో ఉండే మునిసిపల్ ఉన్నత పాఠశాలలో ఆరు నుంచి పదో తరగతి వరకు 850 మంది విద్యార్థులు అభ్యసిస్తున్నారు. ఒక్కో తరగతికి రెండు తరగతుల చొప్పున ఆరు నుంచి పదవ తరగతి వరకు 10 తరగతులు నిర్వహిస్తున్నారు,అన్ని తరగతులకు కేవలం ముగ్గురు ఉపాధ్యాయులు ఉన్నారు. ప్రభుత్వ విద్య అధికారులు దృష్టి పెట్టి తక్షణమే 30 మంది విద్యార్థులకు గాను ఒక టీచర్ను నియమించాలి లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ పరిరక్షణ స్టూడెంట్ ఫెడరేషన్(ఆర్ పీ స్ ఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షుడు నవీన్ కుమార్ జిల్లా కార్యదర్శి బాలు డిఎస్ఎఫ్(డీ స్ ఫ్) ధనాపురం ఉదయ్ నాయకులు వినయ్ వీరేష్ ఎల్లప్ప రామకృష్ణ పాల్గొన్నారు.

## జగనన్న ఆణి ముత్యాలతో పోటీతత్వం పెంపు



గోకవరం ప్రజా పాలన జూన్ 19: జగనన్న ఆణి ముత్యాలతో విద్యార్థులకు పోటీతత్వం పెంపొందు తుందని గోకవరం ఎంపీపీ సుంకల శ్రీవల్లి వీరబాబు అన్నారు సోమవారం మండలంలోని రంప ఎర్రం పాలెం కామరాజుపేట జిల్లా ప్రజా పరిషత్ ఉన్న పాఠశాలలో వీరలంకపల్లి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలోను నిర్వహించిన ఆణిముత్యాలు నగదు పురస్కారాల ప్రధాన కార్యక్రమానికి ఎంపీపీ ముఖ్య అతిథులుగా పాల్గొని వారి చేతుల మీదుగా పదవ తరగతి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్ష ఫలితాల్లో అత్యంత ప్రతిభ కనబరిచిన ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు నగదుతో పాటు ప్రశంస పత్రాలు అందజేశారు ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ విద్యార్థులకు ప్రోత్సాహకాలును అందిస్తే చదువు పట్ల పోటీ తత్వం పెంపొందుతుంది అన్నారు సీఎం జగన్మోహన్ రెడ్డి ఆశయాలను అనుగుణంగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని తెలిపారు అలాగే విద్యార్థుల ఉజ్వల భవితకు విద్యాశాఖలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సమూల మార్పులు తీసుకొచ్చారని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ పాటి రాంబాబు పిఎం సి చైర్మన్ ఎస్ ఎస్ గుప్తా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ పి సత్యానందం హెచ్ఎంలు జి ప్రమీలరాణి ఈశ్వర దేవి ప్రిన్సిపాల్ సర్పంచ్ ఆడపా వెంకటరావు కాటమస్వామి లోవ కుమార్ సింబోతుల శ్రీనివాస్ రాజశేఖర్ ఎం రామకృష్ణ ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు .

## విద్యాశాఖ సాంఘిక శాఖ వెనుకబడిన షెడ్యూల్ తెగల సంక్షేమ శాఖలో విద్యార్థులకు ఉపయోగించే వస్త్రాలను ఆప్కో చేనేత వస్త్రాలను కొనుగోలు చేయాలి




పల్నాడు జిల్లా. నరసరావుపేట. జూన్ 19 (ప్రజాపాలన ప్రతినిధి): విద్యాశాఖ సాంఘిక శాఖ వెనుకబడిన షెడ్యూల్ తెగల సంక్షేమ శాఖలో విద్యార్థులకు ఉపయోగించే వస్త్రాలను ఆప్కో చేనేత వస్త్రాలను కొనుగోలు చేసి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆంధ్ర ప్రదేశ్ చేనేత ఐక్య కార్యాచరణ సమితి పల్నాడు జిల్లా కమిటీ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ శివ శంకర్ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేతన్న నేస్తం పథకం కింద మగ్గాలు ఉన్నన్ని చేనేత కార్యక్రమం 24 వేల రూపాయలు ఆర్థిక సహాయం సమకూర్చుకున్నందుకు ముఖ్యమంత్రి జగన్ కు కృతజ్ఞతలు తెలిపారు నేతన్న నేస్తం పథకం ప్రకారం సొంత మగ్గం ఏర్పాటు ఉంచుకోవాలంటే సొంత ఇల్లు కావాలి రాష్ట్ర ప్రభుత్వం ప్రతి చేనేత కుటుంబానికి మూడు సెంట్లు స్థలం మంజూరు చేసి హౌస్ షెడ్డు నిర్మించాలని కోరారు చేనేత వస్త్ర ఉత్పత్తికి కావలసిన నోరు జెర్రీ పట్టు రంగులు రసాయనాలు మరియు చేనేత వస్త్రాలుపై జిఎస్టిని పూర్తిగా రద్దు చేయాలి ఎందుకు కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం సిఫార్సు చేయాలి. చేనేతలకు కేటాయించిన 11 రకాల వస్త్రాల ఉత్పత్తి రిజర్వేషన్ చట్టాన్ని కఠినంగా అమలుపరచాలి 2023 24 రాష్ట్ర కేంద్ర బడ్జెట్లో రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో 200 కోట్లు నుండి 2000 కోట్ల వరకు కేంద్ర బడ్జెట్ను కేటాయించాలని రాబోవు వార్షిక బడ్జెట్లో ఐదువేల కోట్లు మంజూరు చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో కె వెంకటేశ్వర్లు నాగ ప్రసాద్ రావు జిహెచ్ ప్రసాదు రామకోటయ్య బాబు , కస్తూరి వెంకటేశ్వర్లు అనువాల నాగప్రసాద్ శివ దుర్గారావు మనోహర్ జోగేశ్వరరావు బాలయ్య బాలయ్య రంగారావు తదితరులు పాల్గొన్నారు



పల్నాడు జిల్లాలో జరిగిన అగ్ని ప్రమాదంలో పేదల పూరి గుడిసెలు దగ్ధమైనయి. ఈ ఘటనపై స్పందించిన స్వచ్ఛ మానస్ సేవా ట్రస్ట్ ద్వారా స్నేహ గ్రూప్ డైరెక్టర్ నేరెళ్ల కోటేశ్వరరావు వారి తల్లిదండ్రులు కీర్తిశేషులు శ్రీ నేరెళ్ల కోటయ్య శ్రీమతి రంగమ్మ పేర్లమీద ఐదువేల రూపాయలు విరాళముగా అందజేస్తూ నిరాశ్రయులైన పేదలకు బియ్యము పప్పు నూనె మొదలు నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు

# రాష్ట్రంలో పాలన గాడి తప్పింది, ఆశ్రిత పక్షపాతం, అవినీతి అక్రమాలు హెచ్చు మీరాయి :భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యదర్శి సత్యకుమార్

పల్నాడు జిల్లా .నరసరావుపేట. జూన్ 19 (ప్రజా పాలన ప్రతినిధి): రాష్ట్రంలో పాలన గాడి చెప్పిందని ఆశ్రిత పక్షపాతం అవినీతి అక్రమాలు హెచ్చు మీరాయని భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యదర్శి సత్యకుమార్ అన్నారు. ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ 9 సంవత్సరాల సుపరిపాలన ప్రచార కార్యక్రమం లో భాగం గా ఈ రోజు ది 18-06-2023 ఆదివారం సాయంత్రం 5 గంటలకు నరసరావుపేట పట్టణం లోని స్థానిక పాత పల్నాడు రోడ్డు నందు బహిరంగ సభ నిర్వహించడం జరిగింది. ఈ సభా కార్యక్రమానికి పల్నాడు జిల్లా అధ్యక్షులు ఆలోకం సుధాకర్ బాబు అధ్యక్షత వహించగా , ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యదర్శి సత్య కుమార్లి , గౌరవ అతిథిలుగా మాజీ శాసనసభా సభ్యులు మిట్టా పార్థసారథిలి , జిల్లా సంయోజక్ పునుగుళ్ళ రవి శంకర్ , జిల్లా ఇంఛార్జ్ గాజుల వెంకయ్య



నాయుడు , 9 సంవత్సరాల పరిపాలన ప్రచార కార్యక్రమ స్టేట్ కో ఆర్డినేటింగ్ టీమ్ మెంబర్ శిరసనగండ్ల శ్రీనివాస్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుమ్మడి కోటేశ్వర రావు , యువ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మిట్ట వంశీకృష్ణ , జిల్లా ప్రధాన కార్యదర్శులు, అసెంబ్లీ నియోజక వర్గ కన్వీనర్ లు, జిల్లా ఉపాధ్యక్షులు , కార్యదర్శులు, వివిధ మోర్చ ల రాష్ట్ర జిల్లా నాయకులు తదితర నాయకులు పాల్గొన్నారు. తొలుత సభాధ్యక్షులు జిల్లా అధ్యక్షులు సుధాకర్ బాబు అధ్యక్షోపన్యాసం చేయగా , అనంతరం యువ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మిట్ట వంశీకృష్ణ, సీనియర్ నాయకులు మాజీ శాసన సభ సభ్యులు మిట్ట పార్థ సారథి ప్రసంగించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన జాతీయ కార్యదర్శి సత్య కుమార్ మాట్లాడుతూ రాష్ట్రం లో పాలన గాడి తప్పింది అని, ఆశ్రిత పక్షపాతం , అవినీతి అక్రమాలు హెచ్చు మీరాయి అని , రాష్ట్రం లో అభివృద్ధి అనేది మాచుకైన జరగడం లేదు అని, కేవలం కేంద్ర ప్రభుత్వ పథకాలను పేరు మార్చి స్టిక్కర్ వేసుకొని ప్రజలను ఏమారుస్తున్నారు అని అన్నారు. గడచిన 9 సంవత్సరాల ప్రధాని మోదీ పాలనా కాలం స్వర్ణయుగం అని , బీద బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కి పెద్దపీట వేయడం జరిగింది అని , అందులో ముఖ్యం గా పేదవారికి టిడ్కో ఇల్లు, మహిళ ల ఆత్మ గౌరవం కాపాడటానికి మరుగు దొడ్లు, ఉజ్వల పథకం క్రింద మహిళకు గాస్ , రైతులకు సబ్సిడీ కి ఎరువులు, పంటలకు భీమా , కిసాన్ సమ్మాన్ యోజన ద్వారా రైతులకు ఆర్థిక సాయం, ముద్ర యోజన ద్వారా చిరు వ్యాపారులకు సులభ రుణాలు , జల్ జీవన్ మిషన్ ద్వారా మంచి నీటి కుళాయి లు , గ్రామ పంచాయితీ లకు నూటికి నూరుశాతం కేంద్ర ప్రభుత్వ నిధులతో సీసీ రోడ్లు, స్మశాన వాటికల ఏర్పాటు వంటి మౌలిక వసతుల కల్పన, యువత కు స్కిల్ డెవలప్మెంట్ ద్వారా ఉపాధి అవకాశాల రూపకల్పన , %ఎఖెవ అఅ ×అఒఖ% ద్వారా స్థానికం గా ఉద్యోగ అవకాశాలు మెరుగు పరచడం వంటి ఎన్నో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారు అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ లో కూడా భారతీయ జనతా పార్టీ కి ఒక్క సారి అవకాశం ఇచ్చి ఆశీర్వదించాలి అని కోరారు. ఈ సభా కార్యక్రమం లో జిల్లా లోని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు, జిల్లా పదాదికారులు, నియోజకవర్గ కన్వీనర్లు, జిల్లా కార్యవర్గ సభ్యులు, వివిధ మోర్చా ల రాష్ట్ర , జిల్లా మండల నాయకులు, వివిధ సెల్స్ డిపార్ట్ మెంట్ ల రాష్ట్ర,జిల్లా మండల నాయకులు, మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు మండల నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమం లో పాల్గొని బహిరంగ సభ విజయవంతం చేయడం జరిగింది.

# నిర్వాసితుల సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండా

## మీట్ ది ప్రెస్‌లో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు



విజయవాడ,ప్రజా పాలన ప్రతినిధి : పోలవరం ముంపు ప్రాంత నిర్వాసితులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మోసం చేస్తున్నాయని, ఇచ్చిన హామీలు అమలు చేయకుండా వరదలో ముంచేస్తున్నాయని, ఈ నేపథ్యంలో వారి సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండాగా సిపిఎం ఆధ్వర్యాన మంగళవారం నుండి జుల్కై 4వ తేదీ వరకూ పోలవరం పోరుయాత్ర పేరుతో పాదయాత్ర నిర్వహిస్తున్నామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు తెలిపారు. విజయవాడలో ఎపియుడబ్ల్యుజె, ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన మీట్ ది ప్రెస్‌లో ఆయన మాట్లాడారు. సుమారు 300 కిలోమీటర్ల పాటు సాగే యాత్ర నెల్లిపాకలో బయలుదేరి ముంపు ప్రాంతాలతో పాటు ఏలూరు, కృష్ణా జిల్లాలో పర్యటించి విజయవాడ చేరుకుంటుందని తెలిపారు. పోలవరాన్ని జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించినా పునరావాసం గురించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని తెలిపారు. 55 వేలకోట్ల ప్రాజెక్టులో రూ.33 వేల కోట్లు పునరావాసమే ఉంటే అంత ప్రాధాన్యతగల అంశాన్ని పక్కనబెట్టేసి డ్యాం నిర్మాణం గురించే చర్చిస్తున్నారని అన్నారు. 20వ తేదీ నుండి నిర్వహించబోయే యాత్ర కడుపు మండిన గిరిజనులు ఉనికి కాపాడుకునేందుకు చేస్తున్న యాత్రని అన్నారు. దీనిలో వందలాది మంది గిరిజనులు పాల్గొంటున్నారని, పునరావాసం లేకుండా ప్రపంచంలో ఎక్కడా ప్రాజెక్టులు లేవని, ఇక్కడ మాత్రం పునరావాసం లేని ప్రాజెక్టు కడుతున్నారని ఇది గిరిజన ప్రజలను మోసం, దగా చేయడమేనని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉనికిలోలేని బిజెపికి, వైసిపి, టిడిపి, జనసేన మద్దతు ఇస్తున్నాయని విమర్శించారు. ఒక్కశాతం ఓటు కూడా లేని పార్టీకి రాష్ట్రంలో ఉన్న ప్రాంతీయ పార్టీల సాగిలపడి మద్దతు ఇస్తున్నాయని అన్నారు. ఒక్కరికి కూడా ఉపాధి లేకపోగా స్టీలు ఫ్యాక్టరీతో పాటు వేల ఎకరాల భూ బ్యాంకును కంపెనీల పేరుతో లాక్కుంటున్నారని తెలిపారు. అదే సమయంలో దళితులను వారి భూముల్లోకి వెళ్లనీయకుండా పోలీసులు అడ్డుపెట్టుకుని బెదిరింపులకు దిగుతున్నారని అన్నారు.శాంతి భద్రతలు అంటే కర్రలతో కొట్టుకోవడం, దొమ్మీలు దోపిడీలే కాదని సామాన్య ప్రజలకు రక్షణ లేకపోవడం కూడా శాంతి భద్రతల సమస్యగానే చూడాల్సి ఉంటుందని అన్నారు. గిరిజనులు, దళితులు, మహిళలు, పిల్లలు, యువతులకు రక్షణ లేకుండా పోయిందని తెలిపారు. రేపల్లె సమీపంలో పదో తరగతి చదువుతున్న అమర్నాథ్ తన అక్కను వేధించొద్దన్నందుకు దుండగులు తగులబెట్టి హత్య చేశారని ఇది దుర్మార్గ చర్యని అన్నారు. అలాగే చించినాడలాంటి చోట దళితుల భూముల్లో అక్రమంగా మట్టి తవ్వుతూ ప్రశ్నించిన దళితులపైనే కేసులు బనాయించారని, వారి భూముల్లోకి వెళ్లకుండా పోలీసులను కాపలా పెట్టారని తెలిపారు. పోలీసు వ్యవస్థ కూడా రాజకీయ నాయకులకు సేవ చేసేందుకు పనిచేస్తోంది మినహా ప్రజలకు రక్షణ కల్పించేదిశగా చర్యలు తీసుకోవడం లేదని పేర్కొన్నారు. దిశ చట్టం, యాప్‌లు ఏమి చేస్తున్నాయని ప్రశ్నించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని పేర్కొన్నారు. అనిశ్చితిలో రాష్ట్ర రాజకీయాలు రాష్ట్రంలో ఉన్న ప్రాంతీయ పార్టీలు దాదాపు స్వతంత్రను కోల్పోయాయని అన్నారు.ప్రజల ఛీత్కారానికి గురైన బిజెపి చుట్టే రాష్ట్రంలో ఉన్న వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు తిరుగుతున్నాయని విమర్శించారు. జర్నలిస్టుల పోరాటానికి మద్దతురాష్ట్రంలో సమస్యల పరిష్కారం కోసం, హక్కుల కోసం జర్నలిస్టులు చేస్తున్న పోరాటానికి సిపిఎం పార్టీగా పూర్తి మద్దతు, సంఘీభావం ప్రకటించారు. జర్నలిస్టుల్లో వేర్వేరు సంఘాలు ఉండొచ్చని, సమస్యలు మాత్రమే ఒకటే ఉంటాయని, వాటి పరిష్కారానికి జరిగే పోరాటానికి తమ పార్టీ ఎప్పుడూ మద్దతు ఇస్తుందని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం ఎజెండాగా ముందుకు రాష్ట్రంలో ప్రజలెదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే ఎజెండాగా ముందుకు సాగుతున్నామని ఆయన తెలిపారు. దీనికోసం వామపక్షాలతో కలిసి పోరాడుతామని అన్నారు. ప్రత్యామ్నాయ అభివృద్ధి వ్యూహంతో ముందుకు వెళుతున్నామని చెప్పారు. అంతిమంగా రాష్ట్రంలో బిజెపిని ఒంటరి చేయడమే లక్ష్యంగా ముందుకెళతామన్నారు. రాష్ట్రంలో ఉన్న పార్టీలు కూడా బిజెపితో ఉంటాయో, ఊడతాయో చెబితే అప్పుడు ఏమి చేయాలో ఆలోచిసామని పేర్కొన్నారు. జాతీయస్థాయిలో పాట్నాలో జరిగే సదస్సు కూడా బిజెపికి వ్యతిరేకంగా ఉండే ఓటు చీలకూడదన్న ఆలోచనతోనే జరుగుతోందని పేర్కొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి నిర్వహణపై ఏలేటి పండు బాబు తీవ్ర ఆగ్రహం



గోకవరం ప్రజా పాలన జూన్ 19గోకవరం ప్రభుత్వ ఆసుపత్రిలో కనీస సౌకర్యాలు కల్పించడంలో సంబంధిత అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని ఇక్కడ అధికారులపై ఉన్నతాధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని గోకవరం మండలం అచ్చుతాపురం గ్రామానికి చెందిన ఏలేటి పండు బాబు అన్నారు. ఈ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగుల గోడు పట్టించుకునే నాధుడే లేడా?వైద్యాధికారుల నిర్లక్ష్యం పట్ల చర్యలు తీసుకుంటారా?జనరేటర్ ఉన్న డీజిల్ కొరతకు బాధ్యులు ఎవరు? సామాన్యులకు వైద్యం అందని ద్రాక్షేనా ? అంటూ పలు ఘాటైన విమర్శలు చేస్తూ మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. దీనికి సంబంధించి వివరాలు ఈ విధంగా ఉన్నాయి.గోకవరం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యం పట్ల విలేఖరి ఏలేటి పండు బాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రిలో కనీస సౌకర్యాలు లేక రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని విధుల్లో ఉండవలసిన వైద్య సిబ్బంది రాత్రి వేళల్లో రిజిస్టర్లో సంతకాలు చేసి వారి సొంత పని నిమిత్తం వారి ఇంటికి వెళ్లిపోవడం జరుగుతుందని ఈ విషయమై సదరు నర్సు ని ప్రశ్నించగా వైద్యాధికారి స్థానికంగానే ఉంటున్నారు అత్యవసర కేసులు వస్తే ఫోన్ చేస్తే వస్తారు అని సమాధానం ఇచ్చారు. రాత్రి వేళల్లో విధులు నిర్వహిస్తున్న వైద్యాధికారులు ఫోన్ చేసి పిలిపించుకొని వైద్యం చేయించుకునే పరిస్థితి ఎందుకు రావాలి అనే విషయం అర్థం కావడం లేదు. రోగులకు ఐ వి కానెల్ కనీసం అందుబాటులో లేకపోవడం ఆశ్చర్యం.. అర్ధరాత్రి వేళ కరెంటు సప్లై ఆగిపోగా కరెంటు పోయిన వెంటనే జనరేటర్ నిరుపయోగంగా ఉంది జనరేటర్ ఎందుకు వినియోగించడం లేదని ప్రశ్నించగా డీజిల్ కొరత ఉందని అక్కడి సిబ్బంది సమాధానం చెప్తున్నారు ప్రభుత్వ ఆసుపత్రికి ప్రభుత్వ నిధులు ఉండగా ఆ నిధులు ఖర్చు చేయకుండా నిర్వీర్యం చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు ఇదిలా ఉండగా క్రింది స్థాయి సిబ్బంది చేతివాటం ఎక్కువైందంటూ పలువురు బహిరంగంగానే విమర్శిస్తున్నారు గర్భిణీ కాన్పు జరిగిన తర్వాత 1000 రూపాయలు ఇవ్వండి అంటూ డిమాండ్ చేస్తున్నట్లు విమర్శలు ఉన్నాయి ఫిజికల్ ఫిట్నెస్ సర్టిఫికెట్ కోసం వచ్చిన పలువురు దగ్గర రూ ? 100 రూపాయల నుండి 500 వరకు డిమాండ్ చేసి వసూలు చేస్తున్నట్టు ఆరోపణలు ఉన్నాయి సంఘటనల పట్ల రోగి తరపు బంధువు విలేఖరి ఏలేటి పండు బాబు చేసిన ఆరోపణలపై ఉన్నతాధికారులు ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాలి.

## జగ్గంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఫ్యాన్, స్విచ్ బోర్డ్ లు, సామాగ్రి ధ్వంసం చేసిన ఆకతాయిలు



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి. కాకినాడ జిల్లా జగ్గంపేట లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (హైస్కూల్ ) నందు ప్రతిరోజు పాఠశాల ముగిశాక, సెలవు దినములు, రాత్రి సమయంలో ఆటల పేరుతో ఆకతాయిలు అల్లరి మూకలు స్కూలు ప్రాంగణంలోకి చొరబడుతున్నారు. ఆదివారం సెలవు రోజున 6, 7,8 తరగతి గదులను లో ఉన్న ఫ్యాను, నాడు నేడు పనుల్లో నూతన వైరింగ్ స్విచ్ బోర్డులను ధ్వంసం చేశారు. దీనిపై పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఏ సత్తిరాజు సోమవారం జగ్గంపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. రాత్రి సమయంలో కొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు స్కూల్ ఆవరణంలోకి చొరబడి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తున్నారని, స్కూల్ ఆవరణ ముందు, సిగరెట్ ముక్కలు, గుట్కా బీర్ బాటిల్స్ మొదలైనవి ఉదయం స్కూల్ కి వచ్చేసరికి కనిపిస్తున్నాయన్నారు. రాత్రి వేళలో పోలీస్ పెట్రోలింగ్ నిర్వహించి, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసేందుకు తగు చర్యలు చేపట్టి, హైస్కూల్ కు భద్రత కల్పించి, ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని ఆయన కోరారు.



# స్వర్ణముఖి నది పై బన్నీ యాక్షన్ సీక్వెన్స్ !



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ – క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్ కలయికలో అత్యంత ప్రతిష్టాత్మకంగా వచ్చిన 'పుష్ప– ది రైజ్' చిత్రం సూపర్ హిట్ అయిన సంగతి తెలిసిందే. అయితే, తాజాగా 'పుష్ప 2' పై ఓ క్రేజీ అప్ డేట్ వినిపిస్తోంది. పుష్ప 2 లో యూనిక్ క్యారెక్టరైజేషన్ ఉన్న హీరోగా బన్నీ రోల్ చాలా పవర్ ఫుల్‌గా ఉంటుందట. ముఖ్యంగా స్వర్ణముఖి నది పై బన్నీ – విలన్ల మధ్య ఛేజింగ్ సీన్స్ సినిమాలోనే మెయిన్ హైలైట్ గా నిలుస్తాయట. ఈ సీన్స్ ఇంటర్వెల్ లో వస్తాయని తెలుస్తోంది. బన్నీ పాత్రను పరిచయం చేస్తూ వచ్చే ఈ ఇంటర్వెల్ సీన్స్ గొప్ప థ్రిల్లింగ్ ఎలిమెంట్ గా నిలుస్తాయని.. పైగా ఎవ్వరూ ఊహించని విధంగా ఉంటాయని తెలుస్తోంది. ఇక ఈ పుష్ప సీక్వెల్ లో కొన్ని కీలక పాత్రలతో పాటు పలు కొత్త పాత్రలు కూడా ఈ పుష్ప 2లో పరిచయం కానున్నాయి. ప్రముఖ నటీనటులు ఈ సీక్వెల్ లో కనిపించనున్నారు. అందుకే పుష్ప 2 కోసం ఫ్యాన్స్ రెట్టింపు ఆసక్తితో ఎదురు చూస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని భారీ ఎత్తున నిర్మించింది. ఈ చిత్రానికి దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందించనున్నారు.

# భగవంత్ కేసరి నుంచి కాజల్ ఫస్ట్ లుక్




సక్సెస్ ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి ప్రస్తుతం బాలయ్య బాబుతో భగవంత్ కేసరి అనే సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. భారీ అంచనాలు ఉన్న ఈ చిత్రం షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్ లో జరు గుతుంది. ప్రధాన తారా గణంపై ముఖ్యమైన సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. ఐతే, మేకర్స్ ఎప్పటికప్పుడు వరుస అప్ డేట్ లతో బ్యాక్ టు బ్యాక్ ట్రీట్‌లను అందిస్తున్నారు. ఇప్పటికే టైటిల్‌ను విడుదల చేసిన టీమ్, ఆ తర్వాత టీజర్‌తో పాటు కీలక పాత్రలో నటిస్తున్న శ్రీలీల ఫస్ట్‌లుక్‌ను కూడా విడుదల చేశారు. కాగా ఈ రోజు, కాజల్ అగర్వాల్ పుట్టినరోజు సందర్భంగా తమ హీరోయిన్ ఫస్ట్ లుక్ ను రివీల్ చేశారు. ఈ ఫస్ట్ లుక్ పోస్టర్ లో చీరలో కనిపించిన కాజల్ అగర్వాల్ చాలా హోమ్లీగా కనిపిస్తుంది. పైగా ఆమె సైకాలజీ పుస్తకం చదువుతూ ఫోన్‌లో మాట్లాడుతూ కనిపించింది. మొత్తానికి అద్దాలతో పాటు ఆమె ముఖంలో చిరునవ్వు ఆకట్టుకుంది. భగవంత్ కేసరి మూవీని దసరా కానుకగా విడుదల చేయనున్నారు మేకర్స్. దీనికి ఎస్ థమన్ సంగీతం అందిస్తున్నారు.

# వరుణ్ తేజ్.. ఒక రొమాంటిక్ స్టిల్




మెగా ఫ్యామిలీ నుంచి హీరోగా ఎంట్రీ ఇచ్చిన వరుణ్ తేజ్... మొదటి నుంచి విభిన్నమైన కథలను చేస్తూ.. విలక్షణ నటుడిగా గుర్తింపు తెచ్చుకున్నాడు. గత ఏడాది ఎఫ్ 3 లాంటి కామెడీ ఎంటర్ టైనర్ మూవీతో అలరించిన వరుణ్ తేజ్ ఈ సారి ఫుల్ యాక్షన్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు.వరుణ్ తేజ్ నటిస్తున్న తాజా చిత్రం గాంఢీవధారి అర్జున. ఈ సినిమాకు టాలీవుడ్ స్టైలిష్ డైరెక్టర్ ప్రవీణ్ సత్తారు దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే ఈ మూవీ నుంచి రిలీజ్ అయిన టీజర్ ఫస్ట్ లుక్ ఆకట్టుకుంటున్నాయి. స్టైలిష్ యాక్షన్ ఎంటర్టైన్ మూవీగా తెరకెక్కిన గాంఢీవధారి అర్జున సినిమా ఆగస్ట్ 25 న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు మేకర్స్ ప్రకటించారు.అయితే ఈ సినిమాలో వరుణ్ కు జోడీగా సక్షి వైద్య హీరోయిన్ గా నటిస్తుంది. ఈరోజు ఆమె బర్త్ డే సందర్భంగా చిత్ర యూనిట్ బర్త్ డే విషెష్ చెబుతూ... ఓ రోమాంటిక్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఇందులో వరుణ్ తేజ్ సక్షి వైద్య... రోమాంటిక్ లుక్ లో కనిపిస్తున్నారు. ఇక సక్షి వైద్య అఖిల్ నటించిన ఏజెంట్ సినిమాతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది. కానీ ఈ సినిమా బాక్స్ ఆఫీస్ వద్ద బోల్తా కొట్టింది.ఈ మూవీ వరుణ్ తేజ్ ఇప్పటి వరకూ నటించిన సినిమాలన్ని కంటే ఎక్కువ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. ఇందులో యాక్షన్స్ సీన్స్ టెక్నికల్ హై స్టాండర్డ్స్ తో మెప్పించనున్నాయని సమాచారం. వరుణ్ తేజ్ ను ఇప్పటి వరకూ చూడని స్టైలిష్ లుక్ చూడొచ్చని అంటున్నారు. శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్ పై ప్రముఖ నిర్మాత బి.వి.ఎస్. ప్రసాద్ నిర్మిస్తున్నారు. టాలీవుడ్ స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ మిక్కి జే మేయర్ సంగీతం అందిస్తున్నారు.ఇక ఇటీవల వరుణ్ తేజ్ లావణ్య త్రిపాఠిల ఎంగేజ్మెంట్ గ్రాండ్ గా జరిగింది. వీరు గత కొంత కాలంగా ప్రేమలో ఉన్నట్లు వార్తలు వచ్చాయి. ఆ వార్తలను నిజం చేస్తూ... ఇటీవల వీరు నిశ్చితార్థం చేసుకున్నారు. ఇక వరుణ్ తేజ్ లావణ్య త్రిపాఠిలు ఒప్పుకున్న సినిమాలు అయిపోతే.. వీరి వివాహం గ్రాండ్ గా చేయనున్నారని సమాచారం.

# ఆదిపురుష్.. ఇంత జరిగినా అదే పాట!



అభిమానులు ఎంతో ఎదురుచూసిన ఆదిపురుష్ మూవీ ఎట్టకేల కు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే ఈ మూవీ ప్రజలు కోరుకున్నట్లు లేదు అనే విమర్శలు ఎక్కువగా వినిపిస్తున్నాయి. ముఖ్యంగా ఈ సినిమాలో డైలాగుల విషయం లో అభ్యంతరాలు ఎక్కువగా వ్యక్తమౌతున్నాయి. అది రామాయణ కథ అనే విషయాన్ని మర్చిపోయి ఏదో మాస్ సినిమా డైలాగులు వింటున్న భావన ఎక్కువ మందికి కలిగింది.డైలాగు లు బాగోలేదు అనే విమర్శలు రావడంతో మారుస్తామంటూ కూడా మూవీ టీమ్ ప్రకటించింది. ఈ క్రమంలో రైటర్ మనోజ్ ముంతాషిర్ శుక్లా షాకింగ్ కామెంట్స్ చేశారు. ముందు నుంచి ఆదిపురుష్ రామాయణమనే చెబుతూ వచ్చారు. కానీ మూవీ రిలీజ్ అయిన తర్వాత రామాయణం నుంచి ఇన్స్పైర్ అయ్యి తీసిన కథ అని నిజంగా రామాయణం కాదని చెప్పడం గమనార్హం.సరే ఆయన చెప్పినట్లు ఇది రామయణం కాదు అనే అనుకుందాం. రామాయణాన్ని కేవలం ఆధారంగా చేసుకొని మాత్రమే తీశారనే అనుకుందాం. మరి అట్లాంటప్పుడు ఇది రామాయణం కాదంటే.. మరి ప్రతి థియేటర్ లో హనుమంతుడి కోసం ఒక సీటు ఖాళీ గా ఉంచడం ఎందుకు? ఇవన్నీ ప్రమోషన్స్ కోసం చేసారా అని నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు.అంతేకాదు తన డైలాగుల విషయంలోనూ ఆయన చేసిన కామెంట్స్ ఇప్పుడు వివాదాస్పదంగా మారాయి. తాను ఆదిపురుష్ కోసం 4000వేల లైన్లు రాశానని వాటి లో కేవలం ఐదు ఆరు డైలాగులు పట్టుకొని అవి బాలేవని విమర్శిస్తున్నారని ఆయన ట్విట్టర్ లో పేర్కొన్నారు. రామాయణం లాంటి గొప్ప సినిమాకి డైలాగులు రాయడం పుణ్యంగా భావించాల్సిందిపోయి డైలాగులు లెక్కలేవసుకోవడం ఏంటి సర్ అని కొందరు కామెంట్స్ చేస్తున్నారు. సరే ఆయన చెప్పినట్లు అన్నీ డైలాగులు బాగున్నాయి కేవలం నాలుగు ఐదు బాలేదు అనే అనుకుందాం. కానీ ఆ నాలుగైదు డైలాగులు సినిమా మొత్తాన్ని నాశనం చేస్తున్నాయి అంటే అవి కచ్చితంగా అర్థం చేసుకోవాల్సిందే. బిందెడు పాలల్లో ఒక్క విషయం చుక్క సరిపోదా.. అవి మొత్తం విషం అవ్వడానికి అని కొందరు పేర్కొంటున్నారు. అది అర్థం చేసుకోండా ఆయన అలా మాట్లాడటం కరెక్ట్ కాదనే కామెంట్స్ వినపడుతున్నాయి.

# ఐదుగురు కోలీవుడ్ హీరోల పై రెడ్ కార్డ్ బ్యాన్?



తమిళనాడు నిర్మాతల మండలి అనేది కోలీవుడ్ చలనచిత్ర పరిశ్రమ లో ఒక ఉమ్మడి సంస్థ. ఇది సినీ పరిశ్రమ లో తలెత్తే సామాజిక–రాజకీయ సమస్యలకు పరిష్కార ఉపాయాల ను ఇతర సంస్థలతో కలిసి సమాలోచనలు చేస్తుంది. తాజా మీడియా కథనాల ప్రకారం.. ఐదుగురు కోలీవుడ్ నటులు – శింబు– విశాల్– SJ సూర్య– యోగి బాబు (నటుడు హీరోగా ను చేస్తున్నాడు)– అథర్వలకు నిర్మాత మండలి రెడ్ కార్డ్ జారీ చేసిందని పుకారు వినిపిస్తోంది.సదరు స్టార్లు నిర్మాతల కు సరిగా సహకరించని కారణంగా వారికి రెడ్ కార్డ్ జారీ చేసినట్లు సమాచారం. ఐదుగురు స్టార్లు కొత్త ప్రాజెక్ట్ కోసం చిత్ర నిర్మాతల నుండి ముందస్తు అడ్వాన్స్ లు అందుకున్నారు. అయితే వారు షూటింగ్ కోసం తేదీల ను ఖరారు చేయడానికి నిరాకరించారు.ఈ మేరకు తప్పుకు దండన విధించాలని నిర్మాతల మండలి సర్వసభ్య సమావేశం లో నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. అయితే దీని గురించి అధికారిక ధృవీకరణ లేనందున కౌన్సిల్ ఇంకా నటీనటుల పేర్లను ప్రకటించనందున ఈ నిర్ణయం పుకారుగా భావిస్తున్నారు.నిర్మాతల మండలి నుండి శింబు రెడ్ కార్డ్ పొందడం ఇది మొదటిసారి కాదు. ఎందుకంటే అతడు కొన్ని సంవత్సరాలుగా నిర్మాతలతో వివాదాల్లో ఉన్నాడు. రెడ్ కార్డ్ జాబితా లో నిరంతరం ఉన్నాడు. అయితే మానాడు–వెందు తానింధతు కాదు చిత్రాల తో నిరూపించుకుని కంబ్యాక్ అయ్యాడు.కెరీర్ మ్యాటర్ కి వస్తే ...శింబు తన తదుపరి చిత్రం STR 48 కోసం సైన్ అప్ చేసారు. దీనిని దేశింగ్ పెరియసామి తెరకెక్కిస్తారు. ఇదిలా ఉంటే విశాల్– ఎస్జే సూర్యజ్ ప్రధాన పాత్రల్లో అధిక్ రవిచందర్ దర్శకత్వంలో తెరకెక్కిన 'మార్క్ ఆంటోని' చిత్రం విడుదల కు సిద్ధమవుతోంది.




# నితిన్ - వెంకీ సినిమాలో స్పెషల్ ట్రాక్ ?



'ఛలో' 'భీష్మ' సినిమాలతో తన ఖాతాలో భారీ విజయాలను నమోదు చేసుకున్నాడు వెంకీ కుడుముల. ప్రస్తుతం హీరో నితిన్ తో హీరోయిన్ రష్మికా మందన్నాతో కలిసి మరో సినిమా చేస్తున్నాడు. అయితే, ఈ సినిమాలో లవర్స్ కోసం ఓ స్పెషల్ ట్రాక్ ను డిజైన్ చేశారట మేకర్స్. సెకండ్ హాఫ్ లో నితిన్ – రష్మికా మందన్నా మధ్య వచ్చే ఈ ట్రాక్ లో లవర్స్ మధ్యన ఇగోలను ఫన్నీగా చూపించబోతున్నారు. అలాగే లవర్స్ ఎలా ఉంటే.. తమ మధ్య బాండింగ్ పెరుగుతుంది అనే పాయింట్ ఆఫ్ వ్యూని కూడా ఈ ట్రాక్ లో టచ్ చేయబోతున్నారు. మొత్తానికి మరో ప్రేమ కథతో నితిన్ – వెంకీ కుడుముల ఎంటర్ టైన్ చేయబోతున్నారు. ఇక ఈ సినిమాని మైత్రీ మూవీ మేకర్స్ భారీ తారాగణంతో భారీ స్థాయిలో నిర్మించబోతుంది. ఎలాగూ భీష్మ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా భారీ వసూళ్ళను సాంధించి బ్లాక్ బస్టర్ గా నిలిచింది. దాంతో వెంకీ తర్వాత సినిమా పై ప్రేక్షకుల్లో కూడా ఆసక్తి ఏర్పడింది. అన్నిటికీ మించి భీష్మ తర్వాత వస్తోన్న సినిమా కాబట్టి.. వెంకీ కుడుముల – నితిన్ ల కాంబినేషన్ పై మంచి అంచనాలు ఉంటాయి.

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com